


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## అనంతపురం
## శ్రీ సత్యసాయి

సోమవారం, 26 జనవరి 2026

పేజీలు 13



ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందించాలనే సదుద్దేశంతో స్థాపించి అత్యవసర వైద్య సేవలకు
మహామహానగరాలకు వెళ్లనవసరం లేకుండా ఇప్పుడు మన అనంతపురం లో
మహానగరాలకు దీటుగా అతిపెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్




## సాయినాథ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్

(300) పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

అధునాతన వైద్యసేవలు
ప్రజలకు అందుబాటులో




బళ్లారి రోడ్డు, సిండికేట్ నగర్, రాచానపల్లి, అనంతపురం

08554-223222 | 77997 23222 simsatp@simshealthcare.in

**మా హాస్పిటల్ ప్రత్యేకతలు**

- ఉమ్మడి జిల్లాలోని మొట్టమొదటి 300 పడకల ఆసుపత్రి, అత్యాధునిక టెక్నాలజీతో కూడిన 128 Slice CT స్కాన్, 1.5 T MRI. అల్ట్రా సౌండ్ స్కాన్, Cardiology CATH LAB, సెంట్రల్ క్లినికల్ ల్యాబ్ కలదు.
- అత్యాధునిక ప్రత్యేకతలతో 100 పడకల ICU సౌకర్యంలో నియోనేటల్ ICU సౌకర్యం, చిన్నపిల్లల ICU, 8 సెమినార్ అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, 10 పడకల డయాలసిస్ యూనిట్, 24 గంటలు అత్యవసర వైద్యసేవలు అనుభవజ్ఞులైన డాక్టర్లచే నాణ్యమైన వైద్యం.
- మా వద్ద అపార అనుభవం కలిగిన క్రిటికల్ కేర్ టీం, కార్డియాలజీ, గ్యాస్ట్రోఎంట్రాలజీ, గైనకాలజీ ఆర్థోపెడిక్ పీడియాట్రిక్ న్యూరాలజీ న్యూరో సర్జరీ నెఫ్రాలజీ యూరాలజీ జనరల్ ఫిజీషియన్ డాక్టర్లు ఎల్లవేళలా అందుబాటులో కలరు.
- 24x7 వైద్య సేవలు అందించబడును

**Our Departments**

- ప్రసూతి అండ్ గైనకాలజీ
- న్యూరో సర్జరీ
- న్యూరాలజీ
- జనరల్ మెడిసిన్
- జనరల్ సర్జరీ
- ఆర్థోపెడిక్స్
- నెఫ్రాలజీ
- యూరాలజీ
- కార్డియాలజీ
- ఈ ఎస్ టి
- క్రిటికల్ కేర్ & ఇంటెన్సివ్ కేర్ యూనిట్
- ఎమర్జెన్సీ మెడిసిన్
- పీడియాట్రిక్స్
- రేడియాలజీ
- సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ
- పల్మనాలజీ
- ఫిజియోథెరపీ





## అనంతపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులుగా ప్రసాద్ ప్రమాణ స్వీకారం,

కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు - ఉపాధ్యక్షులు ప్రసాద్



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : అనంతపురము పార్లమెంటు కమిటీ కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం ఉదయం అనంతపురము, రాంనగర్‌లోని కమ్మ భవన్ నందు అత్యంత అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపి ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్?, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి టిజి భరత్ పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెలుగుప్ప మండల టిడిపిపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతపురం పార్లమెంట్ ఉపాధ్యక్షుడు తుమాటి ప్రసాద్ ప్రమాణ స్వీకారం అనంతరం బెలుగుప్ప మండలంలోని టిడిపి ముఖ్య నాయకులైన మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, తగ్గుపర్తి రాధాకృష్ణ, ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్, నర్సాపురం మురళి, చిన్న మల్లప్ప, శశిభూషణ్, పురుషోత్తం, నాయకులు, కార్యకర్తలు, తదితరులు టిడిపి జిల్లా ఉపాధ్యక్షులకు పూలమాల వేసి శాలువతో సన్మానించి, పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. మండల తరపున సన్మాన కార్యక్రమానికి వచ్చిన నాయకులకు, కార్యకర్తలకు ఉపాధ్యక్షులు ధన్యవాదాలు తెలియజేశారు.

## " అంకితభావంతో పనిచేయడం ద్వారా నిర్దేశిత లక్ష్యాల ఛేదింపు.."

-రైల్వే సిబ్బందికి జీఎం శ్రీవాత్సవ 77వ గణతంత్ర దినోత్సవ సందేశం...



గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: రైల్వే బోర్డు నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ వృత్తి పట్ల నిబద్ధత, అంకితభావాల తో పనిచేవలసిన అవసరం ఉందని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ పేర్కొన్నారు. భారత 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన రైల్వే సిబ్బందికి పంపిన తన సందేశంలో.. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రయాణికుల సౌకర్యాల కల్పన భద్రతా చర్యల అమలుదిశగా కీలకచర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుత 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వివిధ అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు ఆయన తన సందేశంలో పేర్కొన్నారు. కేవలం 257 రోజుల్లో వంద మిలియన్ టన్నుల సరుకు రవాణా లక్ష్యాన్ని అధిగమించడం ద్వారా రూ.15,579 కోట్ల రూపాయల స్థల ఆదాయాన్ని ఆర్జించామని,216 మిలియన్ల ప్రయాణీకులను వారి వారి గమ్య స్థానాలకు చేర్చడం ద్వారా రూ.4,611 కోట్ల రూపాయల రెవెన్యూ ఆదాయాన్ని ఆర్జించామన్నారు. రైల్వే స్టేషన్ల అభివృద్ధి, డబ్లింగ్ రైలు మార్గాలు, విద్యుదీకరణ, సిగ్నలింగ్ వ్యవస్థల ఆధునీకరణకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. భద్రతా చర్యలలో భాగంగా 643 కిలోమీటర్ల రైలు మార్గాన్ని పునరుద్ధరించామని, 24 మానవ రహిత లెవెల్ క్రాసింగ్ లను తొలగించడంతో పాటు 39 రోడ్ అండర్ బ్రిడ్జి లను నిర్మించామని మరో తొమ్మిది లెవెల్ క్రాసింగ్ గేట్ లను ఇంటర్ లాక్ చేశామన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో దక్షిణ మధ్య రైల్వే పరిధిలో అనేక కిలోమీటర్ల మేర ట్రాక్ అభివృద్ధి పనులు పూర్తయ్యాయని చెప్పారు. భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ బ్రిడ్జిల పరిశీలన, ట్రాక్ నిర్వహణ పనులను పకడ్బందీగా చేపడుతున్నట్లు వెల్లడించారు. రైళ్ల రద్దీ అధికంగా ఉండే మార్గాలలో 435 రూట్ కిలోమీటర్లలో ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అదనంగా 200 ప్రత్యేక రైళ్లను నడిపినట్లు తెలిపారు. అలాగే, గూడ్స్ ట్రాఫిక్‌లోనూ గణనీయమైన వృద్ధి సాధించామని,తద్వారా రైల్వే ఆదాయం పెరిగిందన్నారు. జోన్ వ్యాప్తంగా వివిధ స్టేషన్లలో 39 లిఫ్టులను, 19 ఎస్కలేటర్లను ప్రారంభించామన్నారు. డిజిటలైజేషన్‌లో భాగంగా ఆన్‌లైన్ సేవలు,స్మార్ట్ సిస్టమ్స్‌ను విస్తృతంగా అమలు చేస్తున్నట్లు వివరించారు. సిబ్బంది సంక్షేమం, శిక్షణ కార్యక్రమాల పై ప్రత్యేకదృష్టి సారించామని చెప్పారు. సిబ్బంది భద్రత, ఆరోగ్య పరిరక్షణ చర్యలతో పాటు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రయాణికుల విశ్వాసాన్ని మరింత పెంచేలా, దేశాభివృద్ధికి దోహదపడే విధంగా దక్షిణ మధ్య రైల్వే పనిచేస్తుందని ఆయన తన సందేశంలో పేర్కొన్నారు.

## వైభవంగా ఆంజనేయ స్వామి రథోత్సవం



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని కల్యం గ్రామంలో ఆంజనేయ స్వామి రథోత్సవం భక్తజన సందోహం నడుమ ఆదివారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు.. ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాత సేవతో మొదలుకొని కుంకుమార్చన, ఉత్సవ మూర్తిని ప్రత్యేకంగా అలంకరించి రథం లో కొలువు తీర్చారు.. సాయంత్రం గ్రామస్తుల ఆధ్వర్యంలో స్వామి వారి రథోత్సవం నిర్వహించారు.. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి బందోబస్తు నిర్వహించారు...ఈ కార్యక్రమంలో తెదేపా నాయకుడు కల్యం తిప్పేస్వామి, పరమేశ్వర, బంక్ పరమేశ్వరప్ప, జైరాం, హనుమేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు హనుమంత రాయుడుపై ఎలుగుబంటి దాడి

**అరచేతి గుప్పట్లో రైతుల ప్రాణాలు**

**ఫారెస్ట్ అధికారులు నిర్లక్ష్యంతో ప్రజల ప్రాణాలకు రక్షణ ఎక్కడ?**

**తూతూ మంత్రంగా ఉద్యోగాలు చేస్తున్న ఫారెస్ట్ అధికారులు**

**ఫారెస్ట్ అధికారులపై ప్రజలు విమర్శలు**



కంబదూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కర్తనపర్తి గ్రామానికి చెందిన రైతు హనుమంత రాయుడుపై ఎలుగుబంటి దాడి చేసిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. రైతులు వారి పొలం పనులకు వెళ్లాలంటే అరిచేతి గుప్పట్లో రైతులు ప్రాణాలు పెట్టుకుని పోవాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. పొలం పనులకు వెళ్లి సమయంలో ఆకస్మాత్తుగా ఎలుగుబంటి హనుమంత రాయుడు పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిందని, హనుమంత రాయుడు కి మెరుగైన చికిత్స కోసం అనంతపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు హనుమంతరాయుడు కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు పేర్కొన్నారు. భయందోళనలో ప్రజలు, రైతులు గురి అయినప్పటికీ ఫారెస్ట్ అధికారులు మాత్రం తూతూ మంత్రంగా ఉద్యోగాలు చేస్తూ, అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్లే ఇలాంటి అఘాయితాలు జరుగుతున్నాయని, ఫారెస్ట్ అధికారులపై ప్రజలు మండి పడుతున్నారు. ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యంతో ఇంకా ఎంతమంది రైతులపై ఎలుగుబంట్లు దాడి చేస్తాయో అంటూ ప్రజలు రైతులు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. ఇదే విషయం ఫారెస్ట్ అధికారి మల్లికార్జున ను సూర్య మేజర్ న్యూస్ వివరణ కోరగా నిత్యం అడవి ప్రాంతంలో తరచు తిరుగుతూ వన్య ప్రాణులను గ్రామాల వైపు రాకుండా, తగు చర్యలు చేపట్టామని, కొన్ని సందర్భాల్లో ఆహారం నీరు కోసం అడవి ప్రాంతం నుండి రైతుల పొలాల వైపు వచ్చి తిరిగి వెళ్ళేటప్పుడు ఇలాంటి సంఘటన జరుగుతుందని మల్లికార్జున తెలిపారు. ఉన్నత అధికారులతో చర్చించి తగు చర్యలు చేపడతామని ఫారెస్ట్ ఆఫీసర్ మల్లికార్జున మేజర్ న్యూస్ కు తెలిపారు.

## జిల్లా అధ్యక్షుడిని కలిసిన తెలుగు తమ్ముళ్లు



బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం దర్గా హోన్నూర్ గ్రామానికి చెందిన టిడిపి నాయకులు ఆదివారం అనంతపురంలో జరిగిన నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం లో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూల నాగరాజును కలిశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, రాయదుర్గం నియోజకవర్గం టిడిపి ఎస్సీ ఎస్టీ అధ్యక్షుడు హెచ్ ఆనంద్, టిడిపి నాయకుడు నాగరాజు, వివెల్ రామాంజనేయులు, తదితరులు కలిశారు.

## మార్కండేయ స్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : సూర్య భగవానుడు దక్షిణాయనం నుండి ఉత్తరాయణం లోకి ప్రవేశించే రథసప్తమి పురస్కరించుకొని నగర శివారులోని తపోవనం మార్కండేయ స్వామి ఆలయంలో పద్మశాలి సంక్షేమ సంఘం నగర అధ్యక్షులు దేవరకొండ నరసింహులు, కార్యదర్శి గోరంట్ల చలపతి సారథ్యంలో భద్రావతి,భావన ఋషుల కళ్యాణం అంగరంగ వైభవంగా పద్మశాలీయులు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, అనంతపురం జిల్లా అధ్యక్షులు జింకా సూర్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ సేపూరి శ్రీరాములు, పద్మశాలి సంఘం మహిళా నాయకురాలు నాగమణి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రథసప్తమి రోజున సూర్యుడు ఆరాధించడం వలన ఆయురారోగ్యాలు ఐశ్వర్యం లభిస్తుందని అన్నారు. సూర్యదేవుడు అదితి,కశ్యప మహర్షికి జన్మించిన దినంగా పురాణాలు చెబుతున్నాయన్నారు. తెల్లవారుజామున నదీ స్నానం చేసి చిక్కుడు ఆకులతో అభ్యంగన స్నానం చేయడం అత్యంత విశేషమని అన్నారు. సూర్యనారాయణ స్వామిని పూజిస్తే జ్ఞానము,ఆరోగ్యముతో పాటు చర్మ రోగాలు నశిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. సూర్యుడికి పాలు చిక్కుడుకాయలతో చేసిన నైవేద్యం సమర్పిస్తే మంచిది అని అన్నారు. ఉదయాన్నే భద్రావతి, భవనారుసులకు నమస్కరించి హోమం కార్యక్రమాన్ని నిర్వహించి,స్వామి కళ్యాణం పద్మశాలీల ఆడపడుచులు, పెద్దలు అందరూ కలిసి భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.స్వామివారి కృపకు పాత్రులై రథసప్తమి రోజున ఆశీస్సులు పొందడం ఎంతో ఆనందమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పద్మశాలి సంక్షేమ సంఘం ధర్మకర్త బోడా సోమశేఖర్, కోశాధికారి గోరంట్ల శ్రీనివాసులు, రాజా రంగయ్య,వగ్గా రాజశేఖర్, జక్కా వెంకట్రామయ్య, జానపాటి సత్యనారాయణ,వెల్పుల సాయికుమార్,దేవిరెడ్డి రాము, కొంతం శివరుద్రా, గుర్రం యుగంధర్, సిండికేట్ నగర్ పద్మశాలి సంఘం నాయకులు పుత్త ఎర్రిస్వామి, రాయుడు, జానపాటి సరోజ, పోతుల రాజేశ్వరి, దేవిరెడ్డి భావన తదితరులు పాల్గొన్నారు.

## ఓటరుగా నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల, తాండ గ్రామంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నా భారత్... నా ఓటు.. భారత ప్రజాస్వామ్య హృదయంలో పౌరుడు అనే నినాదంతో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవము కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో బెలుగుప్ప పోలింగ్ స్టేషన్ నెంబర్ 188,189,190, 192 బూతు లెవెల్ అధికారులు శ్రావణి, కోమల, వినోద్, ప్రదీప్, హరి, మరియు మాజీ ఎంపీటీసీ కంచిరాముడు, సర్పంచ్ సాలీభాయి పాఠశాల ఉపాధ్యాయులు రింధావనమ్మ, గోవింద్ రెడ్డి, పాల్గొని అనంతరం ఓటర్ల దే గురించి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని, 17 సం.లు నిండిన ప్రాస్పెక్టివ్ వారు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, తమ ఓటు హక్కును ఎన్నికలలో ప్రతి ఓటరు తప్పక వినియోగించుకోవాలన్నారు. భారత ప్రజాస్వామ్యానికి ఓటు చాలా విలువైనదని, విద్యార్థులుగా మీరు మీ తల్లిదండ్రులు కూడా ఓటు హక్కును సద్వినియోగం చేసుకొనే విధంగా తెలియజేయాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటు ద్వారానే దేశ భవిష్యత్ మార్చవచ్చు

- ఎస్కేయూ ఫార్మసీ కళాశాలలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



అనంతపురము మేజర్ న్యూస్ : శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ -1 ఆధ్వర్యంలో ఆదివారం"నా భారతదేశం -- నా ఓటు" అనే థీమ్ తో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రెక్టార్.ప్రొఫెసర్ వెంకట నాయుడు, డైరెక్టర్.ప్రొఫెసర్ పి. వెంకట రమణ , ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా. సోమశేఖర్ పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తును నిర్ణయించడంలో యువత పాత్ర అత్యంత కీలకమని, ముఖ్యంగా ఓటు హక్కు వినియోగం ద్వారా దేశంలో మార్పును తీసుకురావచ్చని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు ప్రతి పౌరుడి మౌలిక హక్కు మాత్రమే కాకుండా బాధ్యత కూడా అని తెలిపారు. యువత తమ ఓటు శక్తిని గుర్తించి, ఎన్నికల్లో తప్పనిసరిగా పాల్గొనాలని, ఓటింగ్ ద్వారా దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువత చైతన్యం పెరిగినప్పుడే దేశం సరైన దిశలో ముందుకు సాగుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బీ.ఫార్మసీ ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ప్రోగ్రాం ఆఫీసర్ డా.పి. సత్య సౌమ్య పాల్గొన్నారు.

## ఓటుహక్కు పొందడం ప్రతి పౌరుడి బాధ్యత

### జాతీయ ఓటర్ల దినోత్సవంలో ఈఆర్ఓ రవిశంకర్ రెడ్డి



రాయదుర్గం, మేజర్ న్యూస్: 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును పొందడం ప్రతి పౌరుడి బాధ్యత అని, కావున 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా పేర్లు నమోదు చేసుకోవాలని ఈఆర్ఓ రవిశంకర్ రెడ్డి అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో డ్రెస్ కోడ్ పాటించి ఆదివారం నిర్వహించిన" జాతీయ ఓటర్ల దినోత్సవం"లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ ను సన్మానించారు. 18 ఏళ్లు నిండి నూతన ఓటర్లుగా నమోదైన యువతకు ఆయన ఓటర్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకున్నప్పుడే మంచి నాయకులను ఎన్నుకున్నట్లు అవుతుందన్నారు. తద్వారా ప్రజా స్వామ్య పరిరక్షణ జరుగుతుందన్నారు. ఓటరు జాబితాలో దొర్లిన తప్పొప్పులను ఓటర్లు సరిదిద్దించుకోవాలని సూచించారు. ఓటు హక్కు, వినియోగం పై కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ఓటుహక్కు విలువను కాపాడుతామని ఆయన తెలిపారు. అనంతరం ఆయన ఓటు హక్కును దుర్వినియోగం చేయమని, ఎలాంటి ప్రలోభాలకు లొంగమని ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రతన్ శ్యాంరాయ్, ఆర్ఐ రామాంజినేయులు, ఎలెక్షన్ డీటీ సుజాత, సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్ తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫుడ్ పాయిజన్ కారకులపై కఠిన చర్యలు తీసుకోండి

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గౌని ప్రతాప్ రెడ్డి



రాయదుర్గం, మేజర్ న్యూస్: నియోజకవర్గంలోని కణేకల్లు మండలం, 43 ఉడేగోళం ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్న భోజనంలో జరిగిన ఫుడ్ పాయిజన్ తో 26 మంది విద్యార్థులు అశ్వస్థకు గురైన విషయం తెలిసిందే. ఈ ఘటనకు కారకులైన మధ్యాహ్న భోజన ఏజెన్సీ , సంబంధిత కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కణేకల్లు ఎంపీడీఓ విజయసింహారెడ్డిని ఫోన్ లో కోరినట్లు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, న్యాయవాది గౌని ప్రతాప్ రెడ్డి తెలిపారు. స్థానిక తన నివాస గృహంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. తూతూ మంత్రంగా అధికారులు పాఠశాల ను సందర్శించి హడావుడి చేశారే తప్ప , ఘటనకు బాధ్యులైన వారిపై  ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఇలా చేయడం వల్ల సమాజానికి తప్పుడు సంకేతాలు అందుతాయన్నారు. కావున లాభాపేక్షనాశించి, నాసిరకం సరుకులతో వంటలు చేసి, పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులను వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి..

### ఓటరుగా నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి..

### ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్.



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నా భారత్... నా ఓటు.. భారత ప్రజాస్వామ్య హృదయంలో పౌరుడు అనే నినాదంతో.. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవము కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించగా, ఈ కార్యక్రమంలో ఇంచార్జి కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సి.విష్ణు చరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డీఓ కేశవనాయుడు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు మల్లికార్జున, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ ఓటర్ల దినోత్సవం 2026 సందర్భంగా ఆహుతులు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రాస్పెక్టివ్ ఓటర్ల ప్రతిజ్ఞతో ప్రారంభించారు. అనంతరం చీఫ్ ఎలక్షన్ కమిషన్, న్యూఢిల్లీ వారి డాక్యుమెంటరీ వీడియోను అందరూ తిలకించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 25వ తేదీన భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జాతీయ ఓటర్ల దినోత్సవము నిర్వహించడం జరుగుతోందన్నారు. భారత ఎన్నికల సంఘం నేటి దినాన ప్రారంభమైందని, దానిని పురస్కరించుకుని మనం ప్రతి సంవత్సరం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించుకుంటున్నామన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని, 17 సం.లు నిండిన ప్రాస్పెక్టివ్ వారు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, తమ ఓటు హక్కును ఎన్నికలలో ప్రతి ఓటర్ తప్పక వినియోగించుకోవాలన్నారు. భారత ప్రజాస్వామ్యానికి ఓటు చాలా విలువైనదన్నారు. మన దేశం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం అని, మన దేశంలో 96 కోట్లకుపైగా ప్రజలు ఓటు హక్కు నమోదు చేసుకున్నారని, ఇంకనూ చాలా మంది ఓటరుగా నమోదు కావాల్సి ఉందని, 35 కోట్లు జనాభా ఉన్న యుఎస్ఏలో మన దేశం తర్వాత అత్యధికంగా ప్రజలు ఓటు హక్కు నమోదు చేసుకున్నారన్నారు. 1950 నుంచి ఎన్నో సవాళ్లు ఎదురైనా భారత ఎన్నికల కమీషన్ భారత దేశంలో ఎన్నికలను సజావుగా నిర్వహించడం జరిగిందని, ఎంతో పారదర్శకంగా ఎన్నికలను నిర్వహిస్తోందన్నారు. ఓటు హక్కుపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఓటింగ్ అనేది దేశ అభివృద్ధికి, పరిపాలనకు ఎంతో ముఖ్యమైనదని, ఓటు అనేది చాలా ప్రధానమని, దీని ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలన్నారు. ఎన్నికల కమీషన్ గురించి మనమందరం గర్వపడాలని, ఎన్నికల నిర్వహణకు ముందు, తర్వాత అనేక రకాల ప్రక్రియలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్క ఓటు ముఖ్యమైనదని, ఓటరుగా నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటరుగా ప్రతి ఒక్కరూ గర్వపడండి.. ఓటు వేసేందుకు సిద్ధంగా ఉండండని సూచించారు. ఓటరుగా నమోదు అయిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని మంచి నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు.

## వివేకనంద యోగ కేంద్ర ఆధ్వర్యంలో సామూహిక సూర్య నమస్కారాలు...



అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : రథసప్తమిని పురస్కరించుకుని వివేకానంద యోగ కేంద్ర ఆధ్వర్యంలో సామూహిక సూర్య నమస్కారములు (108 సార్లు) ఆర్ట్స్ కాలేజ్  బాస్కెట్ బాల్ గ్రౌండ్లో భారీ ఎత్తున్న నిర్వహించినట్లు వివేకానంద యోగ కేంద్ర అధ్యక్షులు ఎం రాజశేఖర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో యోగ అనుబంధ సంస్థలు, యోగ సాధకులు, టీచర్లు, విద్యార్థిని విద్యార్థులు మరియు ఆసక్తి కలిగిన పుర ప్రముఖులు యోగా తెలిసిన వారందరూ వచ్చి పాల్గొని తమకు వీలైనన్ని సూర్య నమస్కారములు చేశారు . ఉదయం 5.45 గంటలనుండి 8 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీరామ్ సుధాకర్, యోగా కేంద్ర సభ్యులు దివాకర్ ,మారుతి ప్రసాద్ , ఆంజనేయు లు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. సుమారు 350 మంది సూర్యనమ స్కారం చేసారు. ప్రతి సంవత్సరం వివేకానంద యోగా కేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక సూర్య నమస్కారాలు జరుగుతూ ఉన్నవి. రాబోయే రోజుల్లో ఇంకా పెద్ద ఎత్తున పట్టణ ప్రజలందరూ పాల్గొనాలని కోరారు.

## నంబూరి వైన్ షాప్ దగ్ధం కేసులో మరో ముగ్గురు అరెస్ట్

### 14 రోజుల రిమాండ్... జిల్లా జైలుకు తరలింపు



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా కేంద్రంలోని నంబూరి వైన్ షాప్‌కు నిప్పుపెట్టిన ఘటనలో పరారీలో ఉన్న మరో ముగ్గురు నిందితులను నాల్గవ పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. కోర్టు వీరికి 14 రోజుల రిమాండ్ విధించడంతో జిల్లా జైలుకు తరలించినట్లు నాల్గవ పట్టణ సి.ఐ జగదీష్ తెలిపారు. ఈ నెల 12/13.01.2026 తేదీల మధ్య రాత్రి అనంతపురం నగరంలోని నంబూరి వైన్ షాప్ యజమానిని బెదిరించి, షాప్‌ను ధ్వంసం చేయడంతో పాటు నిప్పంటించడంతో సుమారు రూ.3 లక్షల మేర ఆస్తి నష్టం జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ఇప్పటికే ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. ఈ కేసులో పరారీలో ఉన్నకోనంకి గంగారాం (శ్రీనగర్ కాలనీ, అనంతపురం), అతని డ్రైవర్ వీరేంద్రబాబు, డొక్కా హరి (రుద్రం పేట, అనంతపురం) లను ప్రత్యేక బృందాలు అరెస్టు చేసినట్లు సి.ఐ వెల్లడించారు. ఈ ముగ్గురిని ఈరోజు గౌరవ న్యాయస్థానం ముందు హాజరుపరిచగా, కోర్టు 14 రోజుల రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అనంతరం నిందితులను జిల్లా జైలుకు తరలించినట్లు తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, కఠిన చర్యలు తప్పవని సి.ఐ జగదీష్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి, డిజిపి గారి ఆదేశాల మేరకు చట్ట పరిరక్షణకు పోలీసులు కట్టుబడి పనిచేస్తున్నామని ఆయన తెలిపారు.

## మునిసిపల్ పాఠశాలకు వాటర్ ఫిల్టర్ బహుకరణ

### - పాఠశాల హెచ్ఎం రాజకుమార్



ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్: పట్టణంలోని గాంధీ నగర్ లో గల మునిసిపల్ పాఠశాల నందు విద్యార్థుల దాహాన్ని తీర్చడంలో భాగంగా స్థానిక టిడిపి వార్డు ఇంచార్జ్ కత్తుల బాబ్జి ఆధ్వర్యంలో లింగం చంద్రశేఖర్ సహకారంతో రెండు వాటర్ ఫిల్టర్ లను ప్రధానం చేశారు. పట్టణానికి చెందిన చేనేత ప్రముఖులు లింగం చంద్రశేఖర్ మనవడు, అఖిలేష్, శ్రావణిల దంపతుల కుమారుడు సంవేద్ మొదటి జన్మదినాన్ని పురస్కరించుకొని సహాయం చేయదలిచారు. ఇందులో భాగంగా మున్సిపల్ పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి ఇబ్బందుని గురించి స్థానిక టిడిపి ఇన్చార్జి కత్తుల బాబ్జి సూచనల మేరకు లింగం చంద్రశేఖర్ తమ వంతు సహకారంగా రూ.15 వేల విలువైన వాటర్ ఫిల్టర్ లను పాఠశాలకు బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యుడు రాజ్ కుమార్ మాట్లాడుతూ తమ పాఠశాలలో తాగునీటి కోసం సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో లింగం చంద్రశేఖర్ తమ ఉదారత్వాన్ని చాటుకుని వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడా తమ పాఠశాలకు అవసరమైన వస్తువులను అందిస్తానన్న నమ్మకం కలిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయురాలు, టిడిపి నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఘనంగా రథసప్తమి పూజలు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం హెచ్ ఎల్ సి కాలనీలోని శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో రథసప్తమి పూజలు వ్రతాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు పుబ్బరాజు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ ఉషా ఛాయాదేవి సమేత శ్రీ సూర్యనారాయణ స్వామివారి వ్రతం, రథ సప్తమి యొక్క విశిష్టతను భక్తులకు వివరించారు. పూజ అనంతరం మహా మంగళారతి భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి దేవనూర్ సుందరం విజయకుమార్ నాగభూషణం ఆనంద్ కుమార్ ప్రవీణ్ నాగరతన్నా సువర్ణ మాధవి మహిళ మండలి సభ్యులు భక్తులు పాల్గొన్నారు

## ఘనంగా రథసప్తమి వేడుకలు.



ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్: పట్టణంలోని కొత్తపేటలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు ఆలయ కమిటీ, భక్తాదులు, దాతలు, ఆలయ అర్చకులు సుదర్శన చార్యులు, నాగ నరసింహ నడుమ అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. తొలుత శ్రీ వెంకటేశ్వర స్వామి కు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. తదుపరి ఉత్సవ విగ్రహాలకు పూజలతో పాటు పట్టు వస్త్రాలతో, వివిధ పూలమాలలతో, చత్రము తో కూడిన అలంకరించిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం పట్టణ పురవీధుల లో స్వామివారిని ప్రత్యేక పల్లకిలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ శంకర సంజీవులు, బాల, దత్త శివ, వాలంటీర్స్, అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

### ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన సీఐ కౌలుట్లయ్య, ఎపీఓ భాగ్యలక్ష్మి





శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల సీఐ కౌలుట్లయ్య,శింగనమల మండల ఎపీఓ భాగ్యలక్ష్మి,శింగనమల స్టేషన్ ఉత్తమ మహిళా కానిస్టేబుల్ గా ముబీనా,శింగనమల సర్కిల్ ఆఫీస్ ఉత్తమ ఎఎస్ఐగా నరహరిలు ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికయ్యారు.సోమవారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించే వేడుకల్లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వీరు అవార్డు అందుకోనున్నారు.అవార్డుకి ఎంపికైన వీరిని పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు, ఉద్యోగులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## రథసప్తమిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఊరేగింపు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్లు మండల కేంద్రంలో వెలిసిన శ్రీ భూ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు రథసప్తమి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవ మూర్తిని రథం పై అలంకరించి పురవీధుల గుండా ఊరేగించారు. రథసప్తము సందర్భంగా ఉదయాన్నే ఆలయ అధ్యక్షులు లింగం వెంకటేశులు స్వామివారికి వివిధ అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రసాదం వినియోగించి స్వామివారిని రథంపై ప్రత్యేకంగా అలంకరించి శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయం గుండా బస్టాండ్ మీదగా ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో లిటిల్ ఏంజెల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ భారతి, బూదుగుమ్మ గోపాల్, కృష్ణారెడ్డి, దత్త గంగాధర, ప్రజలు పాల్గొన్నారు.

## అశ్వర్థం బ్రహ్మోత్సవాలు ప్రారంభం..!

### - ముస్తాబైన శ్రీ అశ్వర్థ నారాయణస్వామి క్షేత్రం



తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి నియోజకవర్గం లోని పెద్దపప్పూరు మండలం శ్రీ అశ్వర్థనారాయణస్వామి క్షేత్రంలో మాఘమాసం బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. మొదటి ఆదివారం పురస్కరించుకొని స్వామివారిని దర్శించుకోవడానికి తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున బారులు తీరారు. తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డిలు బ్రహ్మోత్సవాలపై ప్రత్యేక దృష్టి సారించారు. కర్ణాటక రాష్ట్రం నుంచి వివిధ పుష్పాలను తెప్పించి శ్రీ అశ్వర్థ నారాయణస్వామి కట్టను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. విద్యుత్ దీప కాంతుల నడుమ దేవస్థానం విరాజుల్లుతోంది. ఆలయ చైర్మన్ శివ శంకర్ రెడ్డి, ఈఓ సుబ్రహ్మణ్యం, కమిటీ సభ్యులు లు దగ్గరుండి ఏర్పాట్లు పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు.

### నియోజకవర్గ పరిధిలో పెట్టేగిపోతున్న

# నల్ల బొగ్గు మాఫియా...





**మామూళ్లు ఇస్తున్నాం మాకేం భయం..**

**బొగ్గు కాల్చడం మాటున వన్యప్రాణులు బలి..**

**పడకేసిన అటవీ శాఖ అధికారుల పర్యవేక్షణ..**

**యతెచ్ఛగా కాలిపోతున్న పచ్చని కలప..**

**ఇతర ప్రాంతాలకు తరలిపోతున్న నల్ల బంగారం..**

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలో పచ్చని చెట్లను నరికి బొగ్గును కాల్చడం కాల్చిన బొగ్గును ఇతర ప్రాంతాలకు తరలించి భారీగా సొమ్ము చేసుకుంటున్న సంస్కృతి నానాటికి పెరిగిపోతున్న నల్ల బొగ్గు మాఫియా అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని పలు గ్రామాలలోని ప్రజలు చర్చించుకుంటున్నారు నియోజకవర్గ పరిధిలో కుందుర్పి శెట్టూరు, బ్రహ్మసముద్రం కంబదూరు మండల పలు గ్రామాలలోనూ బొగ్గు కాల్చడానికి మహారాష్ట్ర నిర్వాహకులు అర కొ రా పర్మిట్లను అటవీశాఖ అధికారులతో తీసుకొని విచ్చలవిడిగా నల్ల బొగ్గును కాల్చి వేస్తున్నారు అటవీ శాఖ అధికారుల పర్యవేక్షణ పడకేసిందని అటవీశాఖ అధికారులకు మామూళ్లు ఇస్తున్నాం మాకేం భయం అన్న రీతిలో బొగ్గు కాల్చి మహారాష్ట్ర నిర్వాహకులు మీరు ఏమైనా చేసుకోండి మాకేం భయం లేదు అన్న రీతిలో వ్యవహరించడం కోసమెరుపు తద్వారా నిర్వాహకులు బొగ్గును కాల్చడం మాటున ఒకటి రెండు పర్మిట్లను అధికారులతో అనుమతి పొంది అనేక చోట్ల అక్రమంగా బొగ్గును తుదముట్టిస్తున్నారు దీంతో బొగ్గును కాల్చడం మాటున వన్యప్రాణాలు భలి అవుతున్నాయని అర కొర పర్మిట్లతో మరియు బినామీ పేర్లతో మరికొందరు ఇష్టారాజ్యంగా బొగ్గును కాల్చుతున్నారు నిర్వాహకులు ఇతర రాష్ట్రాలకు నల్ల బజారుకు నల్ల బంగారం బొగ్గు తరలించి భారీ ఎత్తున సొమ్ము చేసుకుంటున్నారని తెలుస్తోంది ఒక పర్మిట్ మంజూరు కావాలంటే ఐదు పదివేల దాకా ఆ శాఖ అధికారులకు ముట్టజెప్పాల్సిన పరిస్థితి ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు గ్రామాలలో కంపచెట్ల పొదలను నరికి కాల్చి బొగ్గులు బస్తా తయారు చేస్తే కూలీలకు ఒక బస్తాకు రూపాయలు 150 రూపాయలు ధర చెల్లిస్తారు కానీ ఒక బస్తాకు బొగ్గు కాల్చి నిర్వాహకుడు మాత్రం మార్కెట్లో 1000 రూపాయలకు విక్రయిస్తారని సమాచారం తద్వారా ఒక బస్తా బొగ్గులకు రూపాయలు 850 రూపాయలు అధిక ఆదాయం చేకూరుతుందని అలాగే కంప చెట్ల పొదల మాటున నెమళు కుందేళ్లు జింకలు , స్వేచ్ఛగా జీవిస్తున్నాయి కానీ కంప చెట్లను బొగ్గుల నిర్వాహకులు కూలీలతో నరికి వేయించడంతో వన్యప్రాణాలు మాయమవుతున్నాయని చర్యలు తీసుకోవాల్సిన అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుందని పర్యావరణ పరిరక్షణ విస్మరించి తమకు ఆదాయం వస్తే చాలు అన్న రీతిలో అధికారుల పర్యవేక్షణ ఉందని గ్రామీణ ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారు మహారాష్ట్ర కూలీల చేత పర్మిషన్ లేని కంపచెట్లను తొలగించి ఎక్కడికక్కడే చెట్లను కాల్చేలా వ్యవహరిస్తున్నారని అంతేకాకుండా పర్మిట్ ఒకరి పేరు కాల్చేది మరొక బినామీ పేరు మీదనే మహారాష్ట్ర నుంచి చౌక ధరకు కూలీలను తెచ్చుకొని వారి కష్టం కూడా నిర్వాహకులు దోచుకుంటున్నారని నల్ల బంగారాన్ని నల్ల బజారుకు తరలించి అధిక ధరకు సొమ్ము చేసుకుంటున్నారని మండలంలోని గ్రామీణ ప్రాంత ప్రజలు చర్చించుకోవడం విశేషంగా ఉంది ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామీణ ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారు.

## మెడికోలా హ్యాంగ్ ఓవర్..

**ఫుల్లుగా మద్యం సేవించి నగర వీధుల్లో రాష్ డ్రైవింగ్...**

**జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద త్రుటిలో తప్పిన ప్రమాదం...**

**వాహనదారులు స్థానికులతో వాగ్వివాదం...**

**జార్ఖండ్ రిజిస్ట్రేషన్ వాహనం.. నంబర్ ప్లేట్ పై ఆర్మీ..**
**వెనుక అద్దంపై మెడికల్ సింబల్..**

**ఇద్దరబ్బాయిలు ఓ అమ్మాయి హల్ చల్..**





**ఎవరు 'ఆ' మెడికోలు... ఏమిటి ఆ కథామిషి.. పక్క ఆధారాలతో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.**

**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** అనంత మెడికల్ కళాశాల విద్యార్థులు కొన్ని కొన్ని సందర్భాల్లో పైత్యం నెత్తికెక్కి అర్జున్ రెడ్డి ల్లా.. ఫీల్ అయిపోతున్నారు. విద్యలో ప్రదర్శించాల్సిన ప్రతిభ వీధుల్లో ప్రదర్శిస్తూ కళాశాల గౌరవాన్ని, తల్లిదండ్రుల నమ్మకాన్ని బజారుకీడుస్తున్నారు. శనివారం రాత్రి జరిగిన ఓ సంఘటన ఇందుకు అద్దం పడుతోంది. మెడికల్ కళాశాల నుంచి జార్ఖండ్ రిజిస్ట్రేషన్ తో బయలుదేరిన కారు లో ఇద్దరు అమ్మాయిలు ఒక అబ్బాయి ఉన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న స్పీడ్ బ్రేకర్ వద్ద కూడా ఏమాత్రం స్లో చేయకుండా 100 స్పీడ్ లో వెళ్లడంతో అటుగా వెళుతున్న వాహనదారులు తీవ్ర బయోత్పాతానికి గురయ్యారు. త్రుటిలో ప్రమాదం తప్పిందని తేరుకొని కారు ను వెంబడించగా సింధూర వైన్స్ దగ్గర ఆపి, అక్కడ మద్యం బాటిల్ తీసుకున్నారు. అంతలో అక్కడికి చేరుకున్న వాహనదారులు ఇలాగేనా డ్రైవింగ్ చేసేదని నిలదీయగా.. మెడికోలు ఎదురు దాడికి దిగారు. కారులో ఉన్న మహిళ మెడికో సైతం మద్యం మత్తులో గట్టిగా అరుస్తుండడం గమనార్హం. స్థానికులు తిరగబడ తారు అన్న భయంతో క్లాక్ టవర్ వైపు వేగంగా మెడి కోలు దూసుకెళ్లారు.






## గణతంత్ర దినోత్సవ పరేడ్, బందోబస్తు ఏర్పాట్ల పరిశీలన

### క్రమశిక్షణతో వేడుకలు నిర్వహించాలి జిల్లా ఎస్పీ . జగదీష్

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం పోలీస్ పరేడ్ మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో సోమవారం జరగనున్న సాయుధ బలగాల పరేడ్, బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ జగదీష్, పరిశీలించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్రమశిక్షణతో పరేడ్ నిర్వహించాలని, ప్రముఖులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొనే కార్యక్రమాలకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సాయుధ దళాల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పరిశీలన వాహనంపై వెళ్లి ప్లటూన్ల వారీగా పరేడ్?ను సమగ్రంగా పరిశీలించారు. వి.వి.ఐ.పి తరహాలో జాతీయ పతాకాన్ని ఆవిష్క రించారు. పరేడ్‌లో పాల్గొన్న పోలీస్ సిబ్బంది, హోమ్ గార్డ్స్, ఎన్.సి.సి క్యాడెట్లు, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ బృందాల కవాతును జిల్లా ఎస్పీ గారు పరిశీలించి, క్రమశిక్షణతో సమన్వయంగా నిర్వహించాల్సిన విధానాలపై అధికారులకు తగిన సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. రిపబ్లిక్ డే ఉత్సవాలకు విచ్చేసే వి.వి.ఐ.పి,వి.ఐ.పి అతిథులకు కూర్చునే సిట్టింగ్ ఏర్పా ట్లు, భద్రతా చర్యలు, ఇతర సౌకర్యాలపై ఆరా తీసి ఎక్కడా లోటుపాట్లు లేకుం డా పక్కాగా చేపట్టాలని సూచించారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్రం లోనే గుర్తుండిపోయే విధంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించాలని అధికారులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనే విద్యార్థినీ విద్యార్థులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ చేయాలని తెలిపారు. ఈ ఫుల్ డ్రస్ రిహార్సల్స్?లో పోలీస్ సిబ్బంది, హోమ్ గార్డ్స్, ఎన్.సి.సి క్యాడెట్లు, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ బాలబాలికలు కవాతులో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోలీసు జాగిలాల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, పలువురు ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## సూర్యదేవుని సన్నిధిలో...
## రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, మేజర్ న్యూస్ : రథసప్తమి పర్వదినం సందర్భంగా ఉరవకొండ మండలం బూదగవి శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదివారం దర్శించుకు న్నారు. ఆర్థిక మంత్రి కేశవ్ ను శ్రీ సూర్యనారాయణ స్వామి సేవా సమితి అధ్యక్షులు చత్ర గుడి చిరంజీవి, ప్రతినిధులు మహేంద్ర గౌడ్, సుధాకర్, నాగేంద్ర, చక్రి, ఉగాది లింగ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. మంత్రి కేశవ్ సూర్యనారాయణ స్వామి మూలమూర్తి వద్ద ప్రత్యేక పూజలు చేసి స్వామిని దర్శించుకున్నారు. అర్చకులు స్వామివారి ఆశీర్వచనం అందించి ప్రసాదాలను అందజేశారు. సూర్యనారాయణ స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో ఆలయ జీర్ణోద్ధరణ వ్యవస్థాపకులు కాశీభట్ల అనంత రామ శర్మ , కమిటీ చైర్మన్ చిరంజీవి, ప్రతినిధి మహేంద్ర గౌడ్ ఆదిత్యుని చిత్రపటాన్ని ఆర్థిక మంత్రి కేశవ్ కు బహుకరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు దేవినేని పురుషోత్తం, రేగాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆమిద్యాలలో వైభవంగా రథసప్తమి వేడుకలు





### వేడుకగా సూర్యనారాయణ స్వామి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో వెలసిన అతి ప్రాచీన పురాతనమైన 13వ శతాబ్దపు 800 ఏళ్ల కిందటి చోళ రాజులచే నిర్మించబడిన శ్రీ సూర్య దేవాలయం నందు రథసప్తమి వేడుకలు ఆలయ ఈవో అంగదాల కృష్ణయ్య పర్యవేక్షణలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని సమూహ ఆలయ కార్యనిర్వాహణాధికారి అంగదాల కృష్ణయ్య ఆదేశాల మేరకు ఆలయ అర్చకులు చంద్రమౌళి స్వామి ఆధ్వర్యంలో ఆదివారం సూర్యనారాయణ స్వామికి విశేష పూజలు నిర్వహించారు. వేకువ జామునే ఆదిత్యునికి సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం అష్టోత్తర శతనామ పూజ, ఆదిత్య హృదయ పారాయణ, విశిష్ట పూజలు జరిపారు. అనంతరం ఉదయం 9 గంటలకు శ్రీ చాయ ఉష సమేత సూర్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం వేద పండితుల వేదమంత్రోక్షరణల నడుమ వేడుకగా నిర్వహించారు. గ్రామస్తులతోపాటు జిల్లా వ్యాప్తంగా భక్తులు పెద్ద ఎత్తున హాజరై సూర్యనారాయణ స్వామి కళ్యాణాన్ని తిలకించారు. అంతకుముందు భక్తులు సూర్యనారాయణ స్వామిని దర్శించుకుని స్వామి ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. గ్రామస్తుల సహకారంతో గ్రామ పెద్దలు యావన్మంది భక్తులకు అన్నదాన సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు నాగరాజు, నందకిషోర్, గ్రామ పెద్దలు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

**ఆలయ చరిత్ర :** ఈ దేవాలయం మూడు రాళ్లచే మూడు గర్భగుడులచే త్రికోణ ఆకారంగా నిర్మించబడింది. శివ కేశవులకు భేదం లేకుండా శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి, శివుడు కొలువై ఉన్నారు. శ్రీ సూర్యనారాయణ స్వామి పశ్చిమ ముఖంగా, ఈశ్వరుడు తూర్పుముఖంగా, శ్రీ చెన్నకేశ్వర స్వామి దక్షిణముకంగా వెలసి ఉండుట ఇక్కడి ఆలయ ప్రత్యేకత. శ్రీ సూర్యనారాయణ స్వామి వారికి సహజ సిద్ధంగా ఏడు గుర్రాల రథసారథి అసూరుడు రథచక్రములు హస్తమునందు పద్మములు శిరస్సునందు వర్తులాకారం కలదు. భారతదేశంలో ప్రసిద్ధ పురాతన నాల్గవ సూర్య దేవాలయంగా ఇక్కడి సూర్య దేవాలయాన్ని నిర్మించినట్లు చారిత్రక ఆధారాలు వెల్లడిస్తున్నాయి.



# పార్టీ పట్ల నిబద్ధత కలిగిన వారినే కమిటీలలో స్థానం కల్పించండి

### మేయర్ మహమ్మద్ వసీం

**అనంతపురం, మేజర్ న్యూస్ జనవరి 25:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్ల నిబద్ధత కలిగిన వారినే సచివాలయ కమిటీ లలో స్తానం కల్పించాలని మేయర్ మహమ్మద్ వసీం నేతలకు సూచించారు. 40వ డివిజన్ లోని 24వ సచివాలయ పరిధిలో క్లస్టర్ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి, మేయర్ మహమ్మద్ వసీం ,పరిశీలకుడు రాజశేఖర్ యాదవ్,సచివాలయం ఇంచార్జి ముక్తియర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్షంగా కలసి పని చేద్దామని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరాయని పార్టీ పట్ల అన్ని వర్గాలలోనూ ఆదరణ ఉందన్నారు. పార్టీ మీద అభిమానం ఉన్న వారిని కమిటీలలోకి తీసుకోవాలని సూచించారు. గడువు లోగా అన్ని కమిటీ లు పూర్తి చేద్దామని నాయకులకు సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రహంతుల్లా,అనిల్ కుమార్ రెడ్డి, నాయకులు షరీఫ్,ఖాదర్ ,గుజ్జల లక్ష్మణ్ ,ఇషాక్ ,నలప్ప , పార్వతి,దాదు,సలాం,షెక్షా వలి,సలాం,గౌతమి తదితరులు పాల్గొన్నారు.

# తేజస్ రాయల్ ఆధ్వర్యంలో 15వ డివిజన్ జనసేన పార్టీ కార్యాలయం ఏర్పాటు




### ముఖ్య అతిథిగా విచ్చేసిన జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టీ.సి.వరుణ్

### క్షేత్రస్థాయిలో జనసేనను మరింత బలోపేతం చేయాలని పిలుపు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురము 15వ డివిజన్ జనసేన పార్టీ కార్యాలయాన్ని యువ నాయకులు తేజస్ రాయల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టిసి వరుణ్ హాజరయ్యారు. ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్, నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, తేజస్ రాయల్ రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా టిసి వరుణ్ మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో జనసేనను మరింత బలోపేతం చేయాలని, మీకు అన్నివేళలా తాను అందుబాటులో ఉండే సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానన్నారు. జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. జై జనసేన.. జై జై పవన్ కళ్యాణ్.. టి.సి.వరుణ్ నాయకత్వం వర్ధిల్లాలి.. నినాదాలతో మార్మోగిన ప్రాంగణం మార్మోగింది. టీ.సీ.వరుణ్ నాయకత్వంలో జనసేన పటిష్టతకు శక్తివంచన లేకుండా కృషి చేస్తా... తేజస్ రాయల్ అన్నారు. జనసేన అధినేత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయ సాధనే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శిలు రాప ధనుంజయ్, కిరణ్ కుమార్, సిద్దు, నగర ఉపాధ్యక్షులు సదానందం, గ్రంధి దివాకర్, జిల్లా సహాయ కార్యదర్శులు జయమ్మ, ముప్పూరి కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, రొల్ల భాస్కర్, హుస్సేన్, దరాజ్ భాష, నగర కార్యదర్శిలు లాల్ స్వామి, రాజేష్ ఖన్నా, సంపత్, వల్లంశెట్టి వెంకటరమణ, అంజి, ఆకుల అశోక్, నెట్టికంటి హరీష్, మంగళ కృష్ణ, కార్యక్రమాల కమిటీ సభ్యులు సంతోష్, మధు, చిన్న, వీరమహిళలు అనసూయ, శైలజ, దాసరి సరిత, సుజాత, సుందరి, మంజుల, శరణ్య, డివిజన్ ఇంచార్జ్ లు సుంకర ప్రసాద్, తలారి శీన, కాయగూరల లక్ష్మీపతి, హిద్దు, సాయికుమార్, క్రాంతి, పూల విజయ్, నాగరాజు, ఉదయ్, నౌషాద్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.



# గుడిబండ లక్ష్మీదేవికి జమ్మలబండ డి శ్రీనాథ్ మూర్తి విరాళం

**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ కేంద్రంలో వెలసిన శ్రీ లక్ష్మీ దేవాలయానికి నిర్మాణానికి దాదాపు 50 వేలు విలువ చేసే రెండు టిప్పర్ల 20 ఎం ఎం కంకర ను జమ్మలబండ మాజీ సర్పంచ్ గుడిబండ ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ మూర్తి విరాళం అందజేశారు వారికి ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆయనకుటుంబానికి లక్ష్మీదేవి ఆశీస్సులు ఉంటుంది శుభం చేకూరాలని ఆలయం కమిటీ సభ్యులు నాగరాజు,మాజీ ఎంపీపీ ఎల్కే నరసింహప్ప శ్రీరామప్ప మీసేవ హనుమంతరాయుడు పి ఎన్ మంజునాథ్ గుడ్డదహళ్ళి నాగరాజు, గంగాధర్, యజమాన తిప్పేస్వామి,శివకుమార్ మరియు లక్ష్మీ ఆలయ గుడికట్టు గుడిబండ చిగతూర్పి పలారం గుడ్డదహళ్ళి అన్నదమ్ములు బాంధవులు కృతజ్ఞతలు తెలిపారు.



# అశ్వర్థంలో సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభోత్సవం

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో పప్పూరు లోని అశ్వర్థంలో ఆదివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని తాడిపత్రి రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సేవా సంస్థ నిరంతరం కొనసాగిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను అభినందించారు. అలాగే అశ్వర్థం తిరుణాలకొచ్చే భక్తులకు ఈ చలివేంద్రం చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అనంతరం సేవా సంస్థ తరఫున సీఐ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ గౌరవ సలహాదారు శ్రీరంగయ్య,అధ్యక్షుడు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి రామేశ్వర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నార బోయినశంకర్ ఉపాధ్యక్షుడు కుమారస్వామి, సభ్యులు సుధాకర్, పద్మావతి పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం: జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్



**చెన్నై కొత్తపల్లి:(మేజర్ న్యూస్)** రామగిరి సర్కిల్ పోలీస్ శాఖ మరియు కిమ్స్ సవేరా ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం సికే పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీ ఎస్.ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్ ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.

**విశేష స్పందన:** రామగిరి, కనగానపల్లి, చెన్నే కొత్తపల్లి మండలాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. **వైద్య సేవలు:** గుండె సంబంధిత వ్యాధులు, ఎముకలు, షుగర్, బీపీ, థైరాయిడ్, ఈసీజీ, కంటి మరియు దంత పరీక్షలు ఉచితంగా నిర్వహించి, అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. **పోలీసుల చొరవ:** శిబిరానికి వచ్చిన ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా భోజనం, నీడ, తాగునీరు వంటి సౌకర్యాలను పోలీస్ యంత్రాంగం ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో రామగిరి సీఐ శ్రీధర్, వైద్యులు ఆదిశేషు, ఎస్సైలు సత్యనారాయణ, రిజ్వాన్, ప్రదీప్ రాజ్, కిమ్స్ సవేరా సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# లేపాక్షిలో 16వ జాతీయ ఓటర్ దినోత్సవం

**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లేపాక్షిలో 16వ జాతీయ ఓటర్ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లేపాక్షి మండల తహసిల్దార్ సౌజన్య లక్ష్మీ ఆధ్వర్యంలో జరిగింది , నవోదయ పాఠశాల విద్యార్థులచే తహసిల్దార్ కార్యాలయం నుండి ర్యాలీగా లో బస్టాండ్ వద్ద మనవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు ఆ తర్వాత నంది విగ్రహం వద్దకు చేరుకున్నారు అక్కడ మానవహారం గా ఏర్పడి ప్రతిజ్ఞ చేసి, ఓటు మన హక్కు , ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి, ఓటును అమ్ము కోకూడదన్నారు, ఓటు అనేది ఒక వజ్ర ఆయుధం లాంటిదని తహసిల్దార్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్సై నరేంద్ర , డిప్యూటీ తహసిల్దార్ కుమార్ రెడ్డి, ఆర్ ఐ ప్రమీల, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగడానికి జాగృతి మహిళా కోఆపరేటివ్ బ్యాంక్... విశాల ఫెర్రర్



రామగిరి మేజర్ న్యూస్: మహిళలు ఆర్థికంగా ఎదగడానికి, చైతన్యవంతులుగా చేయడానికి జాగృతి మహిళా కోఆపరేటివ్ బ్యాంకు ను ప్రారంభించడం జరిగింది అని ఆర్డిటి ఉమెన్ ఎంపవర్మెంట్ డైరెక్టర్ విశాలా ఫెర్రర్ పేర్కొన్నారు. శనివారం కనగానపల్లి మండలంలో జాగృతి మహిళా కోఆపరేటివ్ బ్యాంకు ను ఆమె ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా విశాల ఫెర్రర్ మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి చెందడం కోసం బ్యాంకును ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని, రాబోయే రోజుల్లో ఈ జాగృతి బ్యాంకు లాభాల బాటలో పయనించాలని ఆశిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాబిటేట్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి ,వికలాంగుల శాఖ డైరెక్టర్ రఫిక్, ఆర్ డి హనుమంతప్ప, మామిళ్ళపల్లి ఏరియా ఎటిఎల్ పద్మావతి, మండల సీఓ రామకృష్ణ, మధు, వెంకటేష్, శ్రీదేవి, కేశవరెడ్డి, కావేరి, కుమార్ ,బ్యాంకు అధ్యక్షురాలు అరుణ జ్యోతి సిబ్బంది పాల్గొన్నారు.

## శంకరగల్లు గ్రామంలో కెంపేగౌడ జయంతి



గుడిబండ మేజర్ న్యూస్: గుడిబండ మండలం శంకరగల్లు గ్రామం లో నాడా ప్రభు కెంపేగౌడ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా కుంచిటిగా వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ ఎన్.లక్ష్మి నారాయణ గారు మరుయు సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ ,రాష్ట్రా తెలుగు రైతు అధికార ప్రతినిధి కె.న్.పల్లి సురేష్ ,రాష్ట్రా కుంచిటిగా వక్కలిగ సాధికార కన్వీనర్ పాండురంగప్ప, మరియు కుంచిటిగా సోదరులు పాల్గొన్నారు.

## సిద్ధ సమాధి యోగా ఆధ్వర్యంలో సామూహిక సూర్య నమస్కారాలు



గోరంట్ల, మేజర్ న్యూస్ : రథసప్తమి సందర్భంగా సిద్ధ సమాధి యోగా గురువులు సురేష్, భక్తవత్సలం ల ఆధ్వర్యంలో సామూహిక సూర్య నమస్కారాల కార్యక్రమాన్ని ఎస్వీవిఎం డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. 108 సార్లుగా సామూహిక సూర్యనమస్కాలు మంత్రోచ్ఛారణతో చేశారు. ఈ కార్యక్రమంలో దామోదర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, ధనుంజయ, గాజుల రమేష్, బాల మోహన్, పుష్ప, త్రివిక్రమ్, నగేష్, రత్నమయ్య, మదన మోహన్, బత్యాల లక్ష్మీనారాయణ, వెంకటేష్, మధు, కరాటే విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటరుగా గర్వపడండి... ఓటు వేసేందుకు సిద్ధంగా ఉండండి



బొమ్మనహల్, మేజర్ న్యూస్ : భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నా భారత్ నా ఓటు భారత ప్రజాస్వామ్య హృదయంలో పౌరుడు అనే నినాదంతో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం ఆదివారం మండల కేంద్రంలో బొమ్మనహళ్లి లోర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సి మునివేలు మాట్లాడుతూ పద్యం సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని నైతికతో ఓటు వేయాలన్నారు. ఓటింగ్లో యువత పూర్తిగా పాల్గొన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఓటు హక్కు పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్, డిటి రఘు, వీఆర్వోలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కరావులపల్లితండాలో పంచాయతీ భవన్‌కు భూమిపూజ

### అభివృద్ధి పనులకు శ్రీకారం

గోరంట్ల, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కారావులపల్లి తండాలో 32 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న భూమి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వెంకటేశ్వరస్వామి కి పూజ కార్యక్రమం చేసి తరువాత పంచాయతీ భవన్ కి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో భూమి పూజా కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి సవితమ్మ అహర్నిశలు కృషి చేస్తున్నారని, ప్రతి గ్రామంలోనూ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా



కార్యదర్శి నరేష్ కుమార్, సింగల్ విండో అధ్యక్షులు బెల్లల చెరువు చంద్ర, మాజీ ఎంపిటిసి గంగధర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ ఉత్తమరెడ్డి, యువ నాయకులు నిమ్మల శ్రీధర్, సర్పంచ్ రమాదేవి, మాజీ వార్డు మెంబర్ పసుపులేటి శ్రీనివాసులు, వెంకటరెడ్డి మాజీ వైస్ ఎంపీపీ భాస్కర్ రెడ్డి, స్టోర్ డీలర్ శ్రీనివాసులు నాయక్, ప్రతాప్ నాయుడు, రామచంద్రనాయక్, రామస్వామి నాయక్ ఆచారి నాయక్, జగదీష్ నాయక్, కృష్ణా నాయక్, షణ్ముఖ నాయక్, శ్రీశైలం శ్రీనివాసులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోలేపల్లి లో ఉచిత వైద్య శిబిరం...



రామగిరి మేజర్ న్యూస్: సత్యసాయి సెంట్రల్ యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల సహకారంతో శ్రీ సత్యసాయి సేవా సమితి వారు పోలేపల్లి గ్రామం లో ఆదివారం ఉచిత కంటి చికిత్స మరియు దంత వైద్యం శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో దాదాపు 150 మంది కి చికిత్స చేశారు. ఈ కార్యక్రమంలో లో గ్రామ పెద్దలు మరియు శ్రీ సత్యసాయి భజన మండలి పోలేపల్లి వారు పాల్గొన్నారు.

## రిషి విద్యాలయంలో సేవా భారతి సంస్థ ఆధ్వర్యంలో రథ సప్తమీ వేడుకలు



ధర్మవరం రూరల్, మేజర్ న్యూస్ : రిషి విద్యాలయం ప్రాంగణంలో సేవా భారతి సంస్థ సహకారంతో రథ సప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సేవా భారతి సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రథ సప్తమీ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించగా, సూర్య దేవునికి ప్రార్థనలు అర్పించారు. ఈ సందర్భంగా డీన్ భాస్కర్ రెడ్డి రథ సప్తమీ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం యోగ మాస్టర్ తిరుమలేష్ విద్యార్థులతో సూర్య నమస్కారాలు చేయించి, వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను తెలియజేశారు. సి ఏ ఓ రవీంద్ర యోగాభ్యాసం ద్వారా శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత కలుగుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఎంతో ఆసక్తితో యోగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సేవా భారతి తరపున విచ్చేసిన శ్రీ ఎస్. కిషోర్ సేవా నీ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. సమాజ సేవలో సేవా భారతి సంస్థ చేస్తున్న విశేష సేవలను వక్తలు ప్రశంసించారు. ప్రిన్సిపల్ కరణ్ స్వరూప సింగ్ విద్యతో పాటు ఆధ్యాత్మిక విలువలు, సేవా భావన విద్యార్థుల్లో పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా ముగియగా, చివరగా అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## హిరేతుర్పి గ్రామం లో మూడవ రోజు శ్రీ ఆంజనేయస్వామి బ్రహ్మ రథోత్సవం



గుడిబండ మేజర్ న్యూస్: గుడిబండ మండలం హిరేతుర్పి గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామివారికి బ్రహ్మ రథోత్సవం జాతర మహోత్సవం లో హిరేతుర్పి గొల్లహట్టి సింగేపల్లి కరికెర దాసరపల్లి చిగతుర్పి కుంబర నాగేపల్లి చుట్టుపక్కల ఉన్న గ్రామాలు బ్రహ్మ రథోత్సవం శ్రీ ఆంజనేయ స్వామి జాతర మహోత్సవం పాల్గొన్నారు హిరేతుర్పి గ్రామపెద్దలు, ఆలయ అభివృద్ధి ట్రస్ట్ సభ్యులు , రాజకీయ ప్రముఖులు .ముఖ్య నాయకులు ప్రజలు అందరూ బ్రహ్మరథోత్సవం ఘనంగా నిర్వహించారు.

## రత్నాకర్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ.



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ఆర్జె రత్నాకర్ ఆధ్వర్యంలో జిల్లా నోబెల్ టీచర్స్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండరు మరియు డైరీ ని ఆయన చేతులు మీదుగా ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ డైరీ మరియు క్యాలెండర్ ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు సామ కోటి ఆదినారాయణ, ఉపాధ్యాయులు శంకర్, నరసింహులు ,కరుణా సొసైటీ అధ్యక్షులు నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా కార్యకర్త అనారోగ్యంతో మృతి

### 20 వేలు ఆర్థిక సహాయం



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోగల అల్లుగుండు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సీపీ కార్యకర్త పటాన్ అబ్దుల్ రహీం ఆదివారం గుండె పోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న కదిరి వైయస్సార్సీపి ఇంచార్జ్ మక్బూల్ అహ్మద్ రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసరెడ్డి మృతిని కుటుంబానికి తక్షణ సాయంగా 20000 ఆర్థిక సహాయం అందించారు. ఈ మొత్తాన్ని స్థానిక నాయకుల చేత మృతుని కుటుంబ సభ్యులకు అందించారు. వారి కుటుంబ సభ్యులకు పార్టీ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## యస్వీ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని యస్వీ డిగ్రీ,పిజి కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం కళాశాల వైస్ చైర్మన్ సి చక్రధర రెడ్డి అధ్యక్షతన ఎన్ .ఎస్ .ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.విప్రసాద్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, ఓటు ద్వారానే దేశ భవిష్యత్ నిర్మితమవుతుందని ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు కావాలన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కును వినియోగించుకోవాలి హితవు పలికారు . దేశాభివృద్ధిని మార్చేది ఓటే అన్నారు. కళాశాల ఏఓ ఎ.శ్రీనాథ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని 326 ఆర్టికల్ ప్రకారం 18 ఏళ్లు నిండిన జాతీయ పౌరులకు వయోజన ఓటుహక్కు కల్పించారు. కుల, మత, లింగ, ప్రాంత, ధనిక, పేద, వివక్ష లేకుండా అక్షరాస్యులకు నిరక్షరాస్యులకు సార్వత్రిక వయోజన ఓటు హక్కు కల్పించి.. ప్రపంచ రాజకీయ చరిత్రలో గొప్ప విప్లవాత్మక మార్పునకు శ్రీకారం చుట్టింది. అభివృద్ధి చెందిన దేశాల కంటే ముందే మనదేశంలో వయోజన ఓటింగ్ హక్కు కల్పించి, ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసింది. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాన్ని అందించి జాతీయ ఓటరు దినోత్సవంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.టి.శ్రీనివాసులు పిఓ జి.ఆనంద్ బాబు అధ్యాపకులు లావణ్య,దివ్య శ్రీ,అనిల్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గుంజేపల్లి లెవెన్ కె.వి ఫీడర్‌లో తీరనున్న విద్యుత్ సమస్య



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని లెవెన్ కె.వి విద్యుత్ ఫీడర్లో నిత్యం నెల కొంటున్న విద్యుత్ సరఫరా అవాంతరాలు, లో వోల్టేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి ఈ ఫీడర్లో చేపట్టిన నవీకరణ, అప్ గ్రేడ్ పనుల కారణంగా తీరని ఉన్నట్లు ఏఈ జయవర్ధన్ రెడ్డి తెలిపారు. స్థానిక పరిధిలో గలగుంజేపల్లి ఫీడర్ ద్వారా స్థానిక పాత ఊరు, గుడ్డం పల్లి తండా, గుంజేపల్లె గ్రామాలకు విద్యుత్ సరఫరా జరుగుతోందని తరచూ ఈ ఫీడర్లో విద్యుత్ సరఫరాలో అవాంతరాలు నెలకొనడం, గృహస్తులు, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యే పరిస్థితి నెలకొని ఉన్నట్లు ఫిర్యాదులు అందాయని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదివారం గుంజేపల్లి ఫీడర్ లో ఉన్న పాత కండక్టర్లను తొలగించి నూతన కండక్టర్లను సుమారు రెండు కిలోమీటర్ల మేర ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తద్వారా ఈ ఫీడర్ పరిధిలోని విద్యుత్ వినియోగ దారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతుందని తెలిపారు. డి ఈ వరప్రసాద్ రెడ్డి, ఈ కృష్ణదేవ్ చొరవతో ఈ పనులు సత్వరంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఫీడర్లో నెలకొంటున్న విద్యుత్తు అవాంతరాలు, నో వోల్టేజి సమస్యలు తీర్చడానికి అధికారులు చర్యలు చేపట్టడంతో పలువురు విద్యుత్ వినియోగదారులు హర్షం వ్యక్తం చేశారు.

## చింత చెట్లకు రక్షణ కల్పించండి



గుడిబండ మేజర్ న్యూస్: చిగతూర్పి చెరువులో పనికి ఆహార పథకం కింద ప్రభుత్వ భూమిలో చింత చెట్లు గత 50 సంవత్సరాల్లో పెంచి పెద్ద అయినా చేతికి వచ్చిన చింతచెట్లను నిర్లక్షణంగా జెసిబి లుతో మట్టిని తరలించి ధ్వంసం చేస్తున్నారు చెరువులో అక్రమంగా చెరువు భూమిలో వక్క చెట్లు పెట్టిన సంజీవప్ప కుమారుడు శశిధర్ అనే వ్యక్తి గత నాలుగు రోజుల నుంచి మట్టి తవ్వకాలు చేపట్టి చెప్పిన వినకుండా వీఆర్వో రాధమ్మ కు చెప్పిన చూసి చూడనట్టుగా వ్యవహరిస్తూ చేతికి వచ్చిన చింత చెట్లను మట్టి తవ్వకాలు నుంచి పూర్తిగా నాశనం అవుతున్న తరుణంలో రెవిన్యూ అధికారులు అధికారులు పట్టించుకోపోవడం తో దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి దీనిపై ప్రత్యేక చొరవతో చింత తోపును పరిరక్షించండి.

## శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శిగా "ఎజ్జే శంకర్" నియామకం..

### పరిటాల సునీతమ్మ, శ్రీరామ్ ని కలిసిన మండల నాయకులు



చెన్నేకొత్తపల్లి:(మేజర్ న్యూస్): శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన జిల్లా కమిటీలో భాగంగా, చెన్నేకొత్తపల్లి మండలానికి చెందిన సీనియర్ నాయకులు ఎజ్జే కురుబ శంకర్ ని జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా ఎజ్జే శంకర్ మండల ముఖ్య నాయకులతో కలిసి వెంకటాపురంలోని నివాసంలో రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ ని మరియు ధర్మవరం టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

**కష్టపడి పనిచేసే వారికే గుర్తింపు – పరిటాల సునీతమ్మ**

ఈ సందర్భంగా పరిటాల సునీతమ్మ మాట్లాడుతూ, పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న కార్యకర్తలకు, నాయకులకు తెలుగుదేశం పార్టీలో ఎప్పుడూ సరైన గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. పార్టీ అధిష్టానం ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి ఎజ్జే శంకర్ మరింత కృషి చేయాలని ఆమె సూచించారు. పరిటాల శ్రీరామ్ కూడా శంకర్ కి అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని కోరారు. ఎజ్జే కురుబ శంకర్ గతంలో పార్టీలో మరియు ప్రభుత్వ సంస్థల్లో వివిధ కీలక పదవుల్లో సేవలు అందించారు.తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్టానానికి, పరిటాల కుటుంబానికి ఎజ్జే శంకర్ ధన్యవాదాలు తెలిపారు. కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ విజయం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి టిడిపి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఆర్ఎంసి ప్లాంట్ ఏర్పాటు

### మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు మరింత వేగవంతం



హిందూపురం రూరల్ మేజర్ న్యూస్:- హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆధ్వర్యంలో పట్టణ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు 92.50 రూపాయలతో ఇప్పటికే అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి కృప ప్రజలు ఎంత కాలంగా ఎదురు చూస్తున్నా 70 అడుగుల రైల్వే రోడ్డుతో పాటు డివిల్ రోడ్డు 38 వార్డులలో కూడా రహదారులు మురికి కాలువలు కల్వర్టులు సెంట్రల్ లైటింగ్ ఒంటి కార్యక్రమాలు ఎన్నో జగనన్న నేపథ్యంలో ఈ పనులు చేపట్టిన కేఎల్ఎస్ఆర్ సంస్థ ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు మరింత వేగవంతం చేయడానికి ఆటోనగర్ నందు ఆర్ఎంసి ప్లాంట్ ను స్థాపించారు. యానం సి ప్లాంట్ ప్రారంభోత్సవానికి మున్సిపల్ చైర్ పర్సన్ కమిషనర్ ఎమ్మెల్యే ఉత్తిగత కార్యదర్శులు నాయకులు అధికారులు తదితరులు హాజరై పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలకృష్ణ ఆధ్వర్యంలో చేపట్టబోతున్న 92.5 కోట్లు రూపాయలు తో జరుగుతున్న అభివృద్ధి పనులు మరింత వేగంగా పూర్తి కావడానికి కేవిఎల్ ఎస్ ఆర్ సంస్థ ఆర్ఎంసి ప్లాంట్ ను ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఈ ప్రాంతం లో ప్లాంట్ ప్రారంభం కావడంతో సిమెంట్ కాంక్రీటు మెటీరియల్ అంతా ఇక్కడే తయారు చేసుకుని ప్రత్యేక వాహనాల్లో ఆయా ప్రాంతాల్లో చేరుకొని రోడ్లు కాలువ నిర్మాణాలు కోసం సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రాబోయే రెండు మూడు మాసాల్లో ఆర్ఎస్ రోడ్డుతో పాటు మిగతా రోడ్లు పూర్తి కాగలవని అన్నారు. అలాగే త్వరలోనే బాలయ్య బాబు ఆధ్వర్యంలో ఎస్. టి .పి అమృత్ 2.0 కింద 108 కోట్లు తో పాటు 28 కోట్ల రూపాయలతో ఈఎల్ఎస్ఆర్ ట్యాంక్స్ కూడా నిర్మాణాలు జరగబోతుందని అందుకు ఇలాంటి ప్లాంట్లు ఎంతగానో ఉపకరిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ వ్యక్తిగత కార్యదర్శుల శ్రీనివాసరావు ,వీరయ్య ,బాలాజీ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, వర్క్స్ ఇంచార్జీ శ్రీనివాస్ రావు, పట్టణ అధ్యక్షులు వెంకటేష్, ఎం ఈ దస్తగిరి ,డీఈ లు మదన్మోహన్ ,లోకేష్, ఏఈ లు జనార్ధన్, శంకర్ ,కౌన్సిలర్ రాఘవేంద్ర, పార్టీ నాయకులు మంగేష్ ,దుర్గా నవీన్, జనసేన నాయకులు నిమ్మకాయల రాము, బాబు రెడ్డి, ఆమీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఓటు దేశ భవిష్యత్తుకు

# బాటలు తహశీల్దార్




తనకల్లు, మేజర్ న్యూస్: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో ఆదివారం చైతన్య ర్యాలీ నిర్వహించారు. ఆదివారం తహసీల్దార్ కార్యాలయం నుండి పుర వీధుల మీదుగా అంబేద్కర్ కూడలి వరకు తహసీల్దార్ షాబుద్దీన్ ఆధ్వర్యం లో రెవెన్యూ సిబ్బంది ర్యాలీ చేపట్టి ఓటు హక్కు ప్రాధాన్యత ప్రజలకు వివరించారు.ర్యాలీ అనంతరం మానవహారం ఏర్పాటు చేసి ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఓటు హక్కు మన రాజ్యాంగం ప్రసాదించిన అమూల్య హక్కు అని తహసీల్దార్ షాబుద్దీన్ పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ, యువకుడు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు.ఓటు వేయడం కేవలం హక్కు కాదు, బాధ్యత కూడా అని ఆయన స్పష్టం చేశారు.భయం, ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని సూచించారు. మన ఓటు మన భవిష్యత్తు... బలమైన దేశ నిర్మాణానికి ప్రతి ఓటు పునాది అని పేర్కొన్నారు. ఓటు వేయకుండా ఉండడం అంటే మన ఉనికిని మరిచినట్లేనని వ్యాఖ్యానించారు.ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి పౌరుడి పాత్ర కీలకమని, యువత చురుకైన భాగస్వామ్యం దేశ ప్రగతికి దోహదం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జునరావు, సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, వీఆర్వోలు మనోహర, హబీబ్, నరసింహులు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నెట్టికంటి ఆంజనేయ స్వామికి

# విరాళం అందజేత



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్ మండలంలోని కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామికి దాతలు విరాళం అందజేశారు. గుంతకల్ పట్టణ వాస్తవ్యులు వంకదారు రామకృష్ణయ్య శెట్టి, ధర్మపత్ని సుబ్బరత్నమ్మ, వార్ల తరపున వారి కుమారుడు వంకదారు సురేంద్ర ప్రసాద్ (భారత్ పెట్రోలియం పంపు) గుంతకల్లు వారు రూ.1 లక్ష ఒక రూపాయి ఆలయ అధికారులకు అందజేశారు. ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారి వెంకటేశ్వరుడు, ఆలయ పర్యవేక్షకులు రామ్మోహన్ ఆదివారం దాతల ఇంటికి వెళ్లి చెక్కును తీసుకున్నారు. దాతలకు శ్రీ స్వామి వారి శేష వస్త్రం, ప్రసాదం అధికారులు అందజేశారు.

### కసాపురంలో ఘనంగా రథసప్తమి వేడుకలు



**ఘనంగా రథసప్తమి వేడుకలు :** కసాపురంలోనే ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం ఘనంగా రథసప్తమి వేడుకలు జరిగాయి. రథసప్తమి సందర్భంగా సూర్య ఆరాధన, సూర్య నమస్కారములు, పాల పొంగళ్ళు నిర్వహించి, అనంతరం గరుడ వాహనంపై శ్రీ సీతారామచంద్రస్వామి వాళ్లను ప్రాకారోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త సుగుణమ్మ, ఆలయ అధికారులు, వేద పండితులు, అర్చకులు, భక్తులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## భూ వివాదంలో తమ్ముడిని

# హత్య చేసిన అన్న





మడకశిర, రూరల్ న్యూస్: మండల పరిధిలోని బుళ్ల సముద్రం పంచాయితీ బి.రాయపురం గ్రామంలో భూ వివాదంలో తమ్ముడిని హత్య చేసినఅన్న ఘటన స్థానికంగా కలకలం రేపింది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు బి. రాయ పురం గ్రామానికి చెందిన రాధాకృష్ణ(48), ఈరగౌడ్ వరుసకు అన్నదమ్ములు. గత కొన్ని సంవత్సరాల నుండి భూ వివాదాలపై తరచూ గొడవ పడుతుండేవారని కుటుంబ సభ్యులు తెలిపారు. తరచూ భూమి సమస్యల పైన గొడవ పడుతూ ఆదివారం తమ పొలంలోని బోరు బావి వద్ద క్షణికావేశంలో విచక్షణ రహితంగా కొడవలితో తమ్ముడు రాధాకృష్ణను(48) అన్న ఈరే గౌడ్ కొడవలితో క్షణికావేశంలో విచక్షణ రహితంగా హత్య చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మృతుడు రాధాకృష్ణకు ఒక భార్య ఒక కూతురు ఒక కుమారుడు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మడకశిర ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నిందితుడు ఈరేగౌడ్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. పూర్తి వివరాలు పోలీసులు దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

### సూర్య దేవాలయంలో
# వైభవంగా రథసప్తమి వేడుకలు

### కమనీయం... శ్రీ ఛాయా, ఉష సమేత సూర్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం





**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బూదగవిలో వెలసిన అతి ప్రాచీన సూర్య దేవాలయంలో రథసప్తమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ జీర్ణోధరణ వ్యవస్థాపకులు శ్రీ కాశీభట్ల అనంతరామ శర్మ పర్యవేక్షణలో శ్రీ సూర్యనారాయణ స్వామి సేవా సమితి అధ్యక్షులు చత్ర గుడి చిరంజీవి, ప్రతినిధి మహేంద్ర గౌడ్, సేవా సమితి ప్రతినిధులు ఆదేశాల మేరకు ఆలయ అర్చకులు ప్రకాష్ స్వామి ఉదయం 5 గంటల నుంచి 7 గంటల వరకు షోడ శోపచార, ఈశ్వరునికి పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, సూర్యునికి మహాసార పూర్వక అరుణ రుద్రాభిషేకం, మహా మంగళహారతి నిర్వహించారు. తదుపరి 7నుంచి 9.30 గంటల వరకు శ్రీ ఛాయా ఉష సమేత సూర్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని పండితులు వేదమంత్రాల నడుమ వేడుకగా, అత్యంత వైభవంగా జరిపించారు. తదుపరి 9.30 నుంచి 12 గంటల వరకు మహాగణపతి హోమం, నవగ్రహ హోమం, మృత్యుంజయ హోమం, ఆయుష్య హోమం, రుద్ర స్వాహాకార హోమం, మహాసార పూర్వక అరుణ హోమం, దుర్గాసూక్త హోమం, మహా పూర్ణహుతి క్రతువు వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ శాస్త్రోక్తంగా జరిపారు. రథసప్తమని పురస్కరించుకొని రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక నుంచి వేలాదిగా భక్తజనం తరలి వచ్చారు. ఎప్పుడు లేనంత విశేషంగా తరలివచ్చిన భక్తజనంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ చందన పర్యవేక్షణలో ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య ఆరోగ్య సిబ్బంది బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. శ్రీ సూర్యనారాయణ స్వామి సేవా సమితి సభ్యులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన సంతర్పణ జరిపించారు. సూర్యనారాయణ స్వామి దర్శనార్థం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గుంతకల్ డిఎస్పి ఆదేశాల మేరకు ఉరవకొండ అర్బన్ సీఐ మహానంది, ఎస్సై జనార్ధన్ నాయుడు పర్యవేక్షణలో ప్రత్యేక పోలీసు బందోబస్తు నిర్వహించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదిత్యున్న దర్శించుకుని స్వామి ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సమూహ దేవాలయ ఈవో కె విజయ్ కుమార్, శ్రీ సూర్యనారాయణ స్వామి సేవాసమితి సభ్యులు సుధాకర్, నాగేంద్ర, చక్రి, గాది లింగ, రమేష్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కమనీయం... లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం

### వందలాదిగా తరలివచ్చిన భక్తజనం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రసిద్ధ దేవాలయం పెన్నహోబిలంలో రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి కళ్యాణ మహోత్సవం కమనీయం, నయన మనోహరం, నేత్రానందంగా, ఆలయ అర్చకుల వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ అశేష భక్తజన వాహిని మధ్య అత్యంత వైభవంగా జరిపించారు. దేవాలయ కార్యనిర్వాహణాధికారి సి ఎన్ తిరుమలరెడ్డి చేతుల మీదుగా వివాహ క్రతువు నిర్వహించగా, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యులు శ్రీవారి కల్యాణాన్ని నిర్వహించారు. ఉదయాన్నే ఆలయ అర్చకులు మయూరం బాలాజీ చార్యులు, గుండు రావ్, రామకృష్ణ, సాయి శ్రీనివాస్ నరసింహ స్వామి మూలమూర్తికి విశేష పూజలు జరిపారు. అనంతరం ఆమిద్యాల గ్రామం నుంచి ఊరేగింపుగా ఆలయానికి చేరిన సతీ సమేత నరసింహస్వామి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలు, సుగంధ పుష్పాలతో అందంగా అలంకరించి కళ్యాణ వేదికపై కొలువుదీర్చారు. ఆలయ పండితుల వేదమంత్రాల నడుమ కళ్యాణ మహోత్సవం ప్రారంభించారు. ద్వారకానాథ్ చార్యులు మంగళసూత్రాన్ని భక్తులకు చూపించి వారి ఆశీస్సులతో శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి కళ్యాణ వేడుకను కమనీయంగా జరిపించారు. స్వామివారి కల్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులు శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి వారికి రూ.5,790వేల నగదు పెళ్ళికానుకగా సమర్పించారు. అంతకుమునుపు సతీసమేత నరసింహ స్వామి వారు సూర్య ప్రభ వాహనం, గోవాహనం, హనుమంత వాహనం, గరుడ వాహనంపై కొలువుదీరి ఆలయపురవీధుల వెంబడి విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతపురం శాంతి థియేటర్ యజమాని గుర్రం సుధాకర్, తెదేపా నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రేగాటి నాగరాజు, జంగడి గోవిందు, చాబాల ఎర్రి స్వామి, పెద్ద ముష్టూర్ రామకృష్ణ, రాజశేఖర్, ఆమిద్యాల ఆనంద్, రామాంజనేయులు, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, ప్రకాష్ పెద్ద ఎత్తున భక్త జనం పాల్గొన్నారు.

# విదర్భపై ఆంధ్ర ఘనవిజయం

- బీసీసీఐ రంజి ట్రోఫీ పూల్ ఏ లో మొదటి స్థానంలో ఆంధ్ర జట్టు
- సెంచరీ తో చెలరేగిన షేక్ రషీద్..
- అద్భుత బ్యాటింగ్ చేసిన కెప్టెన్ రికీ
- ఆంధ్ర జట్టును ప్రత్యేకంగా అభినందించిన సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్






ఆంధ్ర జట్టును అభినందించిన సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్..

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** ఆర్డిటి అనంత క్రీడా గ్రామం వేదికగా గత నాలుగు రోజులుగా జరుగుతున్న రంజి మ్యాచ్ లో విదర్భ జట్టుపై ఆంధ్ర జట్టు ఘనవిజయం సాధించింది. చివరి రోజు ఆదివారం ఓవర్ నైట్ స్కోర్ 93/1 పరుగులతో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆంధ్ర జట్టు మరో వికెట్ మాత్రమే కోల్పోయి 259 పరుగుల విజయ లక్ష్యాన్ని సునాయాసంగా చేరుకుంది. జట్టులో షేక్ రషీద్ 144 బంతు ల్లో 21 ఫోర్ లతో 132 పరుగులు చేసి అజయంగా నిలిచాడు. మరో ఎండ్ లో కెప్టెన్ రికీ అద్భుతమైన సహకారం అందిస్తూ 92 బంతుల్లో 7ఫోర్లు, రెండు సిక్సార్లతో 64 పరుగులు చేసి ఆంధ్ర జట్టుకు ఘన విజయాన్ని అందించారు. ఆంధ్ర ఓపెనర్ భరత్ 89 బంతుల్లో ఐదు ఫోర్ లతో 43 పరుగులు చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు.

విదర్భ జట్టుపై ఆంధ్ర జట్టు ఘనవిజయం సాధించడం పట్ల సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. జట్టులోని క్రీడాకారులందరూ చక్కటి ప్రతిభ కనబరిచారని, పేరుపేరునా అందర్నీ అభినందించారు. ఇండియన్ సెలెక్టర్ ప్రజ్ఞాన్ ఓజ, ఏ సి ఏ సెలక్షన్ కమిటీ చైర్మన్ ప్రసాద్, సభ్యులు ఎల్లర్, శివకుమార్, వెన్యూ మేనేజర్ వంశీ, ఆర్డిటి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ, ఏ డి సి ఏ కార్యదర్శి యోగి, వైస్ ప్రెసిడెంట్ నూర్ మొహమ్మద్ ఖాన్ తదితరులు మ్యాచ్ ను పర్యవేక్షించారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116



### సూర్యప్రభ
# వాహనంపై శ్రీవారు

### - ఘనంగా రథసప్తమి వేడుకలు

**కదిరి అర్బన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీమతి ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో రథసప్తమి వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించారు. సూర్య భగవానుని జన్మ నక్షత్రం రథసప్తమి అని.. సూర్యుడు మకరరాశి ప్రవేశం ఉత్తరాయన ప్రారంభం సూచికగా రథసప్తమి అని పేరువచ్చిందని పురాణాలు ద్వారా తెలుస్తోంది. అందులో భాగంగా ఆదివారం ఖాద్రి లక్ష్మీనరసింహ స్వామి సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. సూర్యప్రభవాహనంపై స్వామిని వారి వివిధ రకాల పుష్పాలతో విశేషాలంకరణను ఆలయ అర్చకులు గావించారు. తిరుమాడ వీధులలో విహరిస్తున్న లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. రథసప్తమి రోజున శ్రీవారిని దర్శించు కుంటే సకల పాపాలు తొలగి అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల విశ్వాసం. స్వామి వారి ని పంతులు దర్శించుకుని పునీతులయ్యారు. రథసప్తమి సందర్భంగా స్వామి వారి ఆలయం భక్తులతో కిటకిటలాఆడింది. స్వామివారి దర్శనానికి భక్తులు పోగొట్టేత్తడంతో క్యూ లైన్లు వెళ్ళిపోయాయి. స్వామివారి భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కలు తీసుకోవడం జరిగింది. భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈవో వెండిదండి శ్రీనివాసరెడ్డి, అధికారులు చర్యలు తీసుకోవడం జరిగింది.



# దశాబ్దాల కలకు మళ్లీ జీవం...

**పరిటాల రవీంద్ర అప్పర్ పెన్నార్ ఎత్తిపోతల పథకం పునః ప్రారంభం..**

**పథకానికి భూమి పూజ చేసి ప్రారంభించిన పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్..**

**2018లో పరిటాల రవి వర్ధంతి రోజున 804కోట్లతో పథకం మంజూరు..**

**వైసీపీ వచ్చాక ప్రాజెక్టుకు గ్రహణం.. టీడీపీ వచ్చాక మళ్లీ పనులు ప్రారంభం..**

**ఏడాదిలోపు పథకాన్ని పూర్తి చేస్తామన్న ఎమ్మెల్యే పరిటాల సునీత..**

**రైతులందరికీ పరిహారం అందుతుంది.. ఆందోళన వద్దన్న సునీత..**

**ఈ ప్రాంత ప్రజలు సీఎం చంద్రబాబుకు రుణపడి ఉంటారన్న పరిటాల శ్రీరామ్..**

రామగిరి మేజర్ న్యూస్: దశబ్ధాల కల మళ్లీ జీవం పోసుకుంది. అత్యంత కరవు ప్రాంతమైన రామగిరి మండలంలోని పేరూరు ప్రాజెక్టుకు కృష్ణాజలాలు అందించే కార్యక్రమానికి మళ్లీ అడుగులు పడ్డాయి. రాప్తాడు నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నమైన పరిటాల రవీంద్ర అప్పర్ పెన్నార్ ఎత్తిపోతల పథకం పనులు పునః ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆత్మకూరు మండలం, పి.కొత్తపల్లి పంప్ హౌస్ - 2 దగ్గర ఈ పనులు కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులతో కలిసి ప్రారంభించారు. రామగిరి మండలం పేరూరు వద్ద 1.81 టి.యం.సిల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించిన అప్పర్ పెన్నార్ ప్రాజెక్ట్ ఆయకట్టు పరిధిలో 10వేల ఎకరాలకు పైగా ఆయకట్టు ఉంది. ఈ ప్రాజెక్టుకు నీరందించాలని మాజీ మంత్రి పరిటాల రవీంద్ర చాలా ప్రయత్నాలు చేశారు. కానీ ఆ రోజున్న పరిస్థితుల్లో అది సాధ్యం కాలేదు. ఆ కలను ఎమ్మెల్యే పరిటాల సునీత ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో సాధించేందుకు అడుగులు వేశారు. వాస్తవంగా 2018లోనే ఈ ప్రాజెక్టుకు కృష్ణజలాలు అందించే పనులు ప్రారంభమయ్యాయి. కానీ వైసీపీ వచ్చాక ఈ ప్రాజెక్టును పూర్తిగా అటకెక్కించింది. ఇప్పుడు మరోసారి టీడీపీ ప్రభుత్వ హయాంలోనే పనులు ప్రారంభమయ్యాయి. ఆదివారం రోజు ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ వెంకటాపురంలోని పరిటాల రవీంద్ర ఘాట్ వద్ద నివాళులర్పించిన తర్వాత కొత్తపల్లి పంప్ హౌస్ - 2 వద్దకు వెళ్లారు. అక్కడ వారికి వందలాది మంది రైతులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. భారీ గజమాల వేసి అభిమానం చాటుకున్నారు. టపాసులు కాల్చుతూ ఆ ప్రాంతంలో ఎంతో సందడి వాతావరణం కనిపించింది. ప్రత్యేక పూజలు చేసి ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ పనులను ప్రారంభించారు. పనులు ప్రారంభం తర్వాత ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ పరిటాల రవితో పాటు ఈప్రాంత ప్రజల చిరకాల స్వప్నం ఈ ప్రాజెక్టు అన్నారు. 2018లో పరిటాల రవి వర్ధంతి రోజున 804కోట్లతో పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు మంజూరు చేసారన్నారు. ప్రాజెక్టు వద్ద ఒక పైలాన్ కూడా నిర్మించినట్టు చెప్పారు. జీడిపల్లి నుంచి పేరూరు వరకు 54కిలోమీటర్ల మేర కాలువ, 4లిఫ్ట్ లు, 112 స్ట్రక్చర్లతో పాటు, సోమరవాండ్లపల్లి, పుట్టకనుమ రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. రైతులు కూడా ఎంతో మంచి హృదయంతో ఈ ప్రాంతానికి నీరు వస్తే చాలన్న ఉద్దేశ్యంతో భూములిచ్చారన్నారు. పనులు కూడా కొంత వరకు జరిగాయన్నారు. పరిహారం కూడా కొందరు రైతులకు



అందించామన్నారు. అయితే వైసీపీ వచ్చాక ఇక్కడ తోపుగా చెప్పుకునే ఓ వ్యక్తి ప్రాజెక్టులను మార్చి కొత్త ప్రాజెక్టులు నిర్మించి నీరు అందిస్తామన్నట్టుగా గొప్పలు చెప్పుకున్నారన్నారు. సోమరవాండ్లపల్లి, పుట్టకనుమ రిజర్వాయర్లను పూర్తిగా తొలగించారన్నారు. వారికి ఇష్టమొచ్చినట్టుగా డిజైన్లు మార్చారన్నారు. కానీ ఒక్క అడుగు కూడా పని చేయకుండా వదిలేశారన్నారు. ఎన్నికల ముందే తాము స్పష్టంగా చెప్పామని.. అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టును పునఃప్రారంభిస్తామని.. ఇప్పుడు దానిని నిలబెట్టుకుంటున్నామన్నారు. వైసీపీ ఈ పథకానికి తొలగించిన పరిటాల రవి పేరును మళ్లీ చేరుస్తూ.. జీవో ఇచ్చారన్నారు. ఆ రోజు పరిటాల రవీంద్ర ఈ ప్రాంతానికి నీరు తీసుకురావాలని తపించారని.. నీరు వస్తే ఇక్కడ పిల్లల్ని చదివించుకుంటారని.. వేరే మార్గాల్లో వెళ్లకుండా ఉంటారని ఆశించారన్నారు. ఇన్ని రోజులకు ఈ కల నెరవేరే రోజు వచ్చిందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఏడాది లోపు ఈ ప్రాజెక్టును పూర్తి చేసి నీరు అందిస్తామని ఆమె చెప్పారు. భూములిచ్చిన రైతులందరికీ పరిహారం అందిస్తామని.. ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. ప్రస్తుతం 45కిలోమీటర్ల మేరకు కాలువ నిర్మాణం పూర్తైందని.. మరో 14కిలోమీటర్లు నిర్మించాల్సి ఉందన్నారు. ఇందుకు రైతులంతా సహకరించాలని కోరారు. మరోవైపు పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గానికి ఈ రోజు నిజమైన పండుగ లాంటిదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఈ ప్రాంత ప్రజలు ఎప్పుడూ రుణపడి ఉంటారన్నారు. 2014కు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన పాదయాత్రలో ఈ ప్రాంతానికి వచ్చి ప్రజల కష్టాలు చూశారన్నారు. అందుకే అధికారంలోకి వచ్చాక పరిటాల రవీంద్ర వర్ధంతి రోజునే దావోస్ లో ఉన్నప్పటికీ ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు. కానీ ప్రభుత్వం మారాక పేరూరుతో పాటు రాష్ట్రంలోని అనేక ప్రాజెక్టులు ఆగిపోయాయన్నారు. కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఎక్కడ మంచి పేరు వస్తుందోనన్న అక్కసుతోనే ఇలా చేశారన్నారు. పుట్టకనుమ రిజర్వాయర్ అన్నది ఈ ప్రాంతానికి ఎంతో అవసరమని.. ఆరోజు ఎన్టీఆర్ కూడా ఇక్కడ రిజర్వాయర్ నిర్మించాలని చూశారన్నారు. ఇలాంటి వాటిని కూడా గత వైసీపీ ప్రభుత్వంలో అటకెక్కించారన్నారు. కానీ చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అయ్యాక.. ఈ పరిస్థితిని వివరించగానే పథకం పునఃప్రారంభానికి అంగీకారం తెలిపారన్నారు. మళ్లీ పరిటాల రవీంద్ర వర్ధంతి మరుసటి రోజున దీనిని ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ ప్రాంత ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎప్పటికీ రుణపడి ఉంటారన్నారు. కరవు పరిస్థితులతో అల్లాడిన ఈ నేలపై మూడున్నర టీఎంసీల నీరు పారుతుందంటే.. ఇక్కడ ప్రజలు నమ్మలేకపోతున్నారన్నారు. ఏడాది లోపు వారి సంతోషాన్ని ప్రత్యక్షంగా చూసేలా ప్రాజెక్టు పూర్తవుతుందని శ్రీరామ్ అన్నారు.






## ఇంద్రావతిలో జాతీయ ఓటర్ల దినోత్సవం

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని, ఓటరుగా నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెదేపా నాయకులు మాజీ సర్పంచ్ ఎర్రగుంట్ల వెంకటేశులు, సీనియర్ నాయకులు బి. సుధాకర్ తెలిపారు. మండలంలోని ఇంద్రావతి గ్రామంలో రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాయకులు ఎర్రగుంట్ల వెంకటేశులు, బి సుధాకర్ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని అవగాహన కల్పించారు. ముఖ్యంగా యువత తమ ఓటును నమోదు చేసుకుని నైతికతతో ఓటు వేయాలన్నారు. అందరి చేత ఓటర్ల దినోత్సవం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ సహాయకులు సురేష్, సూరి, గ్రామస్తులు గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఓటరుగా నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఉరవకొండ నియోజకవర్గ ఈ ఆర్ ఓ తిప్పే నాయక్, ఉరవకొండ తహసిల్దార్ ఎస్. మహబూబ్ బాషా తెలిపారు. ఉరవకొండ ఎస్.కె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నా భారత్... నా ఓటు.. భారత ప్రజాస్వామ్య హృదయంలో పౌరుడు అనే 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి తిప్పే నాయక్, తహసిల్దార్ ఎస్. మహబూబ్ బాషా, ఎన్నికల ఉప తహసిల్దార్ వరప్రసాద్ పాల్గొన్నారు. ఓటర్ల దినోత్సవం సందర్భంగా తొలుత ఓటర్ల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఈ ఆర్ ఓ తిప్పే నాయక్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆవిర్భావాన్ని పురస్కరించుకొని జనవరి 25వ తేదీన భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించుకోవడం ఆనవాయితీగా తెలిపారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు నమోదు చేసుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని గుర్తు చేశారు. మన దేశం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని, ఇంకా చాలామంది ఓటరుగా నమోదు చేసుకోవాల్సి ఉందని గుర్తు చేశారు. ఎన్నికల సంఘం ఎన్నో సవాళ్లు ఎదుర్కొని భారతదేశంలో ఎన్నికలను సజావుగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఎన్నికల ఉపతహసిల్దార్ వరప్రసాద్ అందరి చేత ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞను చేయించారు. 75 ఏళ్లు నిండిన సీనియర్ ఓటర్లను ఈ ఆర్ వో తిప్పే నాయక్, తహసిల్దార్ ఎస్. మహబూబ్ బాషా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సీనియర్ నాయకులు అశ్వర్థ, వీఆర్వో రాధమ్మ, రెవెన్యూ సిబ్బంది శారద సీనియర్ ఓటర్లు పాల్గొన్నారు.

# ప్రజా చైతన్యానికి "మన్ కీ బాత్" శక్తివంతమైన వేదిక

**మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి**

రాయదుర్గం, మేజర్ న్యూస్: ప్రధాన మంత్రి నరేంద్రమోది 2014 అక్టోబర్ 3వ తేదీ (విజయదశమి)న ప్రారంభించిన" మన్ కీ బాత్ " (మనసులో మాట) కార్యక్రమం సామాన్య ప్రజలతో నేరుగా మాట్లాడడానికి, దేశాభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ, వారిని చైతన్య పరచడానికి ఓ శక్తివంతమైన వేదికగా నిలిచిందని మాజీ ఎమ్మెల్యే , భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. రాయదుర్గం నియోజకవర్గం డి.హీరేహాళ్ మండలం, జాజరకల్లు గ్రామంలో, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో ఆదివారం "మన్ కీ బాత్ " కార్యక్రమాన్ని తిలకించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మన్ కీ బాత్ 130వ ఎపిసోడ్ లో మన రాష్ట్రంలోని అనంతపురం జిల్లా నీటి సంరక్షణ విధానం



గురించి ప్రధానమంత్రి మాట్లాడడం అభినందనీయమన్నారు. అందులోను రాయదుర్గం నగరవనాన్ని చూపుతూ నీటి సంరక్షణ గురించి ఇక్కడి ప్రజలు పడే తపన గురించి ఆయన స్వయంగా మాట్లాడడం హర్షణీయమన్నారు.

ఎడారిని తలపించే అనంతపురం జిల్లా వర్షాభావం వల్ల ఎర్రనేలలతో కూడిన భూములు బీళ్లు వారాయన్నారు. తగినంత సాగునీరు లేక కరువు తాండవిస్తున్నా, ఇక్కడి ప్రజలు వెనుకంజ వేయలేదని చెప్పడం గర్వకారణమన్నారు. అలాగే అనంత నీరు సంరక్షణ పేరుతో 10 జలశయాలు తవ్విన విధానం, మొక్కలు పెంచి పచ్చదనం పరుచుకున్న విధానాన్ని ఆయన ప్రసంగించారన్నారు. ప్రతినెల చివరి ఆదివారం నిర్వహించే ప్రధానమంత్రి మన్ కీ బాత్ కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ తప్పకుండా చూడాలని ఆయన సూచించారు. మన్ కీ బాత్ కార్యక్రమాన్ని తిలకించిన వారిలో భాజపా నాయకులు మాజీ మండల కన్వీనర్ వన్నూరుస్వామి, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, ఓబుళాపురం సర్పంచ్ మల్లికార్జున, భాజపా సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, కల్యం సురేష్, వెంకటేష్ రెడ్డి, హొసగుడ్డం మంజు, మైనార్టీ నాయకులు ఖాసింపీరా, హనుమన్న, గిరీష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ కమిటీల
# బలోపేతమే లక్ష్యం

### పిలుపునిచ్చిన ఎంపీటీసీ మహబూబ్ బి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాదిక్



**అనంతపురం మేజర్ న్యూస్ జనవరి 25:**ఎంపీటీసీ మహబూబ్ బి రుద్రంపేట పంచాయతీ అనంతపురం (అర్బన్) ఈరోజు రుద్రంపేట పంచాయతీ ఎంపీటీసీ మహబూబ్ బీ ఆధ్వర్యంలో నివాసము నందు గ్రామ కమిటీ ముందస్తు అవగాహన సదస్సు సమావేశం నిర్వహించారు. అలాగే తెలుగు సవ్వడి దినపత్రిక నూతన క్యాలెండర్ పంపిణీ. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాదిక్ వలి మాట్లాడుతూ.. రుద్రంపేట పంచాయతీలో ప్రతి ఒక్క కార్యకర్త గ్రామ కమిటీలు చేరాలని పేరుపేరునా పిలుపునిచ్చారు 2029లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలవడానికి అలాగే అనంతపురం అర్బన్ శాసనసభ్యుడుగా అనంత వెంకటరామిరెడ్డి గెలుపు కొరకు ప్రతి ఒక్కరూ గ్రామ కమిటీలో చేరి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధితో పనిచేయాలని ప్రతి ఒక్క కార్యకర్తకు పిలుపునిచ్చారు దయచేసి కోవర్ట్ పనులు చేయకుండా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కష్టపడాలని అలాగే కష్టపడిన వారికి అనంత వెంకట్రాం రెడ్డి గారు గుర్తించి ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తారని భరోసా ఇచ్చారు. ఈరోజు అనంతపురంలో ఎంతో అభివృద్ధి చేసిన ఘనత అనంత వెంకట్రామిరెడ్డి మనము రుద్రంపేట పంచాయతీలో గర్వంగా చెప్పాలంటే ఏదైనా విపత్తు వర్షాభావం వచ్చినప్పుడు మనము నగరములోకి రావాలంటే ఎంతో ఇబ్బంది పడేవారు అలా ఇబ్బంది పడకుండా బ్రిడ్జి కట్టించిన ఘనత వెంకట్రాం రెడ్డి గారు అలాగే రుద్రంపేట పంచాయతీ రోడ్డును 90% పూర్తి చేస్తే ఎన్నికల కోడ్ వలన 10 పర్సెంట్ మిగిలినది దానికి రంగులు వేసి మేము చేశామని తెలుగుదేశం వారు ప్రతి ఒక్క మీటింగులో సెల్ఫ్ డబ్బా కొట్టుకుంటున్నారు అభివృద్ధి అంటే ఒక అనంత వెంకటరామిరెడ్డికే సాధ్యము కనుక 2029లో కచ్చితంగా కూటమి ప్రభుత్వము ఇంటికి పోతుంది వైయస్సార్ ప్రభుత్వము ప్రజల్లోకి వస్తుంది అని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మహబూబ్ బీ, బీసీ సెల్ నగర ఉపాధ్యక్షులు ఆవేట రామ్మూర్తి, వార్డు మెంబర్, సుభద్రమ్మ, పరంధామ, వెంకట్రాముడు, దూద్ వలి, కాజా, మేజర్ చంద్ర, అక్కమ్మ, జయమ్మ, నాగమణి, షేక్ బార్ ఆరిఫా, తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ ప్రత్యక్ష ప్రసారంను వీక్షించిన బిజెపి నాయకులు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** దేశ ప్రధాని నరేంద్ర మోడీ మాన్ కీ బాత్ 130 ఎపిసోడ్ ఆదివారం ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఈ కార్యక్రమం జిల్లా కేంద్రంలో ద్వారకా నగర్ మండలంలోని గంగా నగర్ 49వ డివిజన్లోని, 59వ పోలింగ్ బూత్ లో మండల ప్రధాన కార్యదర్శి సంఘాల ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, మాజీ మీడియా ప్రతినిది చలపతి ,జిల్లా ఉపాధ్యక్షులు పామి శెట్టి నాగరాజు,మండల అధ్యక్షులు పవన్ దర్శన్ , నాగరాజు అయ్యప్ప, రాజేంద్ర, వాల్మీకి నాగరాజు, నరేంద్ర, సూరి , దత్త, మల్లి కార్జున, శ్రీనివాస్ బాబు, గిరి ప్రసాద్ , భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన
# సీఐ కౌలుట్లయ్య, ఎపీఓ భాగ్యలక్ష్మి





**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల సీఐ కౌలుట్లయ్య,శింగనమల మండల ఎపీఓ భాగ్యలక్ష్మి,శింగనమల స్టేషన్ ఉత్తమ మహిళా కానిస్టేబుల్ గా ముబీనా,శింగనమల సర్కిల్ ఆఫీస్ ఉత్తమ ఎఎస్ఐగా నరహరి లు ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికయ్యారు.సోమవారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించే వేడుకల్లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వీరు అవార్డు అందుకోనున్నారు.అవార్డుకి ఎంపికైన వీరిని పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు, ఉద్యోగులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## వాలీబాల్ ఆడుతూ.. యువకుడు మృతి



**నల్లచెరువు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కే పూలకుంట గ్రామంలో వాలిబాల్ ఆడుతూ కే. పూలకుంట గ్రామానికి చెందిన యువకుడు జావీద్(17) అక్కడికక్కడే కుప్ప కూలిపోయారు. తోటి స్నేహితులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. యువకుని ఆకస్మిక మృతి వలన గ్రామంలో అలుముకున్నాయి.



## వైసీపీ నూతన కమిటీ ఎంపిక కోసం
# ప్రత్యేక సమావేశం

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలో వైసీపీ నాయకులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వైసీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ ఆధ్వర్యంలో శింగనమల మండల అధ్యక్షులు పరంధామ రెడ్డి, అబ్జర్వర్ శంకర్ రెడ్డి సమక్షంలో శింగనమల గ్రామ పంచాయతీ గ్రామ కమిటిని ఎకగ్రీవంగా ఎంపిక చేశారు.గ్రామ కమిటీ అధ్యక్షులుగా బెస్త గోపాలు,ప్రధాన కార్యదర్శిలుగా ముంటిమడుగు వెంకటప్ప,నాగభూషణం,నాగార్జున తదితరులను ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి ఎన్ వీ నారాయణ,కోఆప్షన్ సభ్యులు ఆలీభాషా,నాయకులు దిద్దుకుంట భాస్కర్ రెడ్డి,లగిశెట్టి రాజ, నాగ వర్ధన్ రెడ్డి,బండి శీన, నవీన్ కుమార్, డాక్టర్ శివ శంకర్ రెడ్డి, వెంకటనారాయణ, అంజల్ రెడ్డి,శివపురం రమణ, నాగభూషణం, మసూద్, రాముడు, బోయ ముని, గోపాల్ రెడ్డి, వెంకటనారాయణ,వీరాంజి,జెల్లి గోపీ,ముని తదితరులు పాల్గొన్నారు.



## ఆదికవి యోగివేమన జయంతి ఉత్సవాలు

### రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ.. పార్టీలకు అతీతంగా పాల్గొన్న రెడ్లు

**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్:** ఆదికవి శ్రీ యోగివేమన జయంతి ఉత్సవాలు సందర్భంగా రెడ్డి జేఏసీ (జాయింట్ యాక్షన్ కమిటీ) ఆధ్వర్యంలో హిందూపురం పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ, భారీ ఎత్తున రెడ్డి సోదర సోదరీమణుల పాల్గొన్నారు. బెంగళూరు రోడ్డులోని వేమారెడ్డి సర్కిల్ వద్ద శ్రీ యోగివేమన విగ్రహానికి అందరూ పూలమాలలు వేసి గౌరవంగా నమస్కారాలు అర్పించారు. మారుతి లేవుట్ రెడ్డి సంఘం స్థలంలో జరిగిన మీటింగ్ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొని, ఆదికవి యోగివేమన సిద్ధాంతాలు, రెడ్డి సామాజిక ఐక్యతపై చర్చించారు. ఈ కార్యక్రమం ద్వారా రెడ్డి కులజాతి బాంధవత్వం మరింత బలపడుతుందని, సామాజిక సేవలకు అంగీకారం తెలియజేశారు.ర్యాలీలో పాల్గొన్న రెడ్డిలు తమ భక్తి, ఐక్యతను ప్రదర్శిస్తూ పట్టణ ప్రజలను ఆకట్టుకున్నారు. ఈ ఉత్సవాలు హిందూపురం పట్టణంలో ఉత్సాహకరంగా జరిగాయి.

## మంచి మనస్సు చాటుకున్న సీఐ కౌలుట్లయ్య



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం సోదనపల్లి గ్రామానికి చెందిన వంతల ప్రసన్నకుమారి, వంతల రాజన్న,వంతల శ్రీలక్ష్మి, పరచ వెంకటమ్మ,ఇద్దరు పిల్లలు ఒరిస్సాలోని పూరి జగన్నాథుని దర్శించుకోవడానికి వెళ్లారు.నిన్న రాత్రి వారి బ్యాగులు పర్సులు మొత్తం దొంగలు దోచుకెళ్లారు. దీంతో వారు తిరిగి రావడానికి చార్జీలకు కూడా డబ్బులు లేక విదిలేని పరిస్థితుల్లో పూరీలో ఓ జర్నలిస్టుని సంప్రదించారు. అతను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి ఫోన్ చేసి వివరాలు తెలిపారు. వెంటనే శింగనమల సీఐ కౌలుట్లయ్య ని ఫోన్ లైన్ లోకి తీసుకొని బాధితులతో మాట్లాడిస్తూ అక్కడి ఆర్పిఎఫ్ పోలీసుల ద్వారా వారి ధైర్యం నింపి వారికి రైల్వే టికెట్లు,ఆహారం అందించడం జరిగింది. వెంటనే సీఐ స్పందించిన తీరు సోదనపల్లి గ్రామ ప్రజలతో పాటు శింగనమల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఎమ్మార్పీఎస్ ఎంఎంఎస్
# రాప్తాడు మండల కమిటీ ఎన్నిక




**రాప్తాడు మేజర్ న్యూస్ :** ఎమ్మార్పీఎస్ ఎంఎంఎస్ రాప్తాడు మండలం నూతన కమిటీ ఎన్నిక సమావేశం మరూరు గ్రామంలో జిల్లా అధ్యక్షులు పూజారి చెన్నకేశవులు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ ఎంఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కేపీ నారాయణస్వామి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దళితులపై రోజురోజుకు దాడులు, వేధింపులు, కుల వివక్ష, భూ కబ్జాలు పెరిగిపోతున్నాయని, వీటికి వ్యతిరేకంగా కమిటీ పోరాడుతుందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ ఎంఎంఎస్ గత 30 సంవత్సరాల నుంచి పోరాటాలను కొనసాగిస్తుందని, దళితులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, హక్కుల కోసం భవిష్యత్తులో కూడా పోరాడుతుందని తెలిపారు. అనంతరం ఎమ్మార్పీఎస్, ఎంఎంఎస్ రాప్తాడు మండల అధ్యక్షులుగా సి. నాగేంద్ర, ఉపాధ్యక్షులుగా కరుణాకర్, ఎం. చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శిగా ఏ .కరుణాకర్ , మండల సహాయ కార్యదర్శిగా. టి. శ్రీకాంత్, యూత్ ప్రెసిడెంట్ గా. బి. కదిరప్ప, మండల కార్యదర్శిగా. పి. కరుణాకర్ ను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ దళితులకు ఎక్కడ అన్యాయం జరిగినా.. వారి సమస్యలు పరిష్కారం కోసం కమిటీ ఆధ్వర్యంలో పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్న ఆంజనేయులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బడిగి రాజు, ఆర్టిఐ కార్యకర్త కురుగుంట, గోవిందు, గడ్డం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన వైఎస్ఆర్సీపీ నేతలు

**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండలంలోని పలు ప్రాంతాల్లో జరిగిన విషాద ఘటనల నేపథ్యంలో వైఎస్ఆర్సీపీ నాయకులు బాధిత కుటుంబాలను పరామర్శించారు. వార్డు సభ్యుడు ఉత్తన్న అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన నివాసానికి వెళ్లిన కదిరి వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త బి.ఎస్. మక్బూల్ , మండల కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.మండ్లిపల్లి గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త జరిపిటి రఘు ప్రమాదానికి గురైన విషయం తెలుసుకు న్న వెంటనే నేతలు ఆయనను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. అదే విధంగా ఎస్సీకాలనీకి చెందిన కార్యకర్త నరసింహులు అనారోగ్యంతో మృతి చెందడంతో నివాళులర్పించి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే చాంద్ బాషా, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, దేశీ సంజీవరెడ్డి, నిజాం, శ్రీనివాసులు, స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కేసుల పరిష్కారంలో దిట్ట సీఐ హరినాథ్

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని మారెంపల్లికి చెందిన హుస్సేన్ బంధువు మాస్రూర్ సొంత ఊరు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మొరదాబాద్ కు వెళ్లేందుకు కళ్యాణదుర్గం లో కడప కు వెళ్లే ఆర్టీసీ బస్సు ఎక్కినాడు అదే బస్సులో అనంతపురం బస్టాండులో కడప టౌన్ కు చెందిన సంతోష్ కుమార్ అనే వ్యక్తి కూడా తన లగేజ్ తో పాటు బస్సు ఎక్కినాడు. మస్రుర్ ట్రైన్ లో వెళ్లేందుకు తాడిపత్రిలో లగేజ్ తో పాటు దిగుతూ పొరపాటున సంతోష్ కుమార్ బ్యాగ్ తీసుకుని దిగినాడు. బస్సు తాడిపత్రి దాటిన తర్వాత తన బ్యాగు కనిపించలేదని అందులో తన 3.5 తులాల బంగారం ఉందని సంతోష్ కుమార్ డ్రైవర్ కు తెలుపగా డ్రైవర్ సదరు మాస్రూర్ కళ్యాణదుర్గం లో ఎక్కినాడు అని తెలపగా, సంతోష్ కుమార్ కళ్యాణదుర్గం టౌన్ సిఐ హరినాథ్ కు జరిగిన విషయం గురించి ఫిర్యాదు చేయగా అప్రమత్తమైన సీఐ హరినాథ్ తన సిబ్బందితో కలసి సీసీ కెమెరా లను పరిశీలించి ,మొరదాబాద్ లో ఉన్న మస్రూర్ ఆచూకీ కనుక్కొని సదరు బ్యాగ్ లో ఉన్న సంతోష్ కుమార్ కు చెందిన 3.5 తులాల బంగారును ఇతర వస్తువులను వెనక్కి తెప్పించి బాధితులకు అందజేశారు. తప్పిపోయిన బంగారంను వెనక్కి తెప్పించడం లో కృషి చేసిన సిబ్బంది లింగరాజు, మోహన్ కృష్ణ ను జిల్లా ఎస్పీ జగదీశ్ అభినందించారు.

## తెదేపా మండల ప్రధాన కార్యదర్శిగా పుట్ల రవీంద్ర ఎంపిక

### – హర్షం వ్యక్తం చేసిన చేసిన తెలుగుదేశం నాయకులు



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ నల్ల మాడ మండల ప్రధాన కార్యదర్శి గా పేమనకుంటపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు రవీంద్ర ఎంపిక చేయడం పట్ల నల్లమాడ తెలుగుదేశం పార్టీ నాయకులు పలువురు హర్షం వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ తెదేపా ఆవిర్భావం నుంచి పార్టీకి నిబద్ధతతో కృషి చేయడం జరిగింది. అందుకోసం పార్టీ జిల్లా నాయకత్వం గుర్తించి ఈ పదవికి ఎంపిక చేయడం ద్వారా పుట్ల రవీంద్ర భవిష్యత్తులో మరిన్ని పదవులు ఉంది పార్టీ కోసం నిరంతర కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు. అదే విధంగా పుట్ల రవీంద్రను ఎంపిక చేసిన జిల్లా నాయకులు హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథి . పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు సమాధి కట్టి... డైవర్షన్ పాలిటిక్స్ చేస్తారా?

### – హంద్రీనీవా సామర్థ్యాన్ని 40 టీఎంసీలను 5 టీఎంసీలకు కుదించింది చంద్రబాబే

### -- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజం



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డితో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చీకటి ఒప్పందం చేసుకుని రాయలసీమ లిఫ్ట్? ఇరిగేషన్? ప్రాజెక్ట్?కు సమాధి కట్టారని వైఎస్?ఆర్?సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు ఆపేయడంతో సీమ ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుండడంతో హంద్రీనీవా ద్వారా 190 రోజుల్లో 40 టీఎంసీలు తరలించామంటూ డ్రామాలకు తెరలేపారని మండిపడ్డారు. ఆదివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు ఎప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నా ప్రచార ఆర్భాటం తప్పితే చిత్తశుద్ధితో ఏపనీ చేయరని విమర్శించారు. అపద్ధాలు చెప్పడంలో చంద్రబాబుకు సాటెవరూ లేరని ఎద్దేవా చేశారు. హంద్రీనీవాకు 1983లో తొలుత ఎన్టీఆర్? శంకుస్థాపన చేసి పునాదిరాయి మాత్రమే వేశారన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబు 1996లో ఉరవకొండలో హంద్రీనీవాకు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. మళ్లీ 1999లో 40 టీఎంసీలు కాదని 5 టీఎంసీలకే హంద్రీనీవాకు కుదించి ఆత్మకూరులో శంకుస్థాపన చేశారని తెలిపారు. 2004లో వైఎస్? రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక 5 టీఎంసీల జీవోను రద్దు చేసి 40 టీఎంసీలకు చేశారని అన్నారు. ఆ తర్వాత పనులు వేగవంతం అయ్యాయని, దాని ఫలితంగానే 2012 నుంచి రాయలసీమకు కృష్ణాజలాలు వస్తున్నాయన్నారు. 2019లో వైఎస్? జగన్?మోహన్?రెడ్డి సీఎం అయ్యాక అనంతపురంలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం సందర్భంగా హంద్రీనీవా సామర్థ్యాన్ని 10 వేలకు పెంచాలని తాము కోరిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ తర్వాత 6300 క్యూసెక్కుల సామర్థ్యంతో పనులు చేయడానికి నిధులు మంజూరు చేయడంతో పాటు వైసీపీ హయాంలోనే టెండర్లు పూర్తయ్యాయని తెలిపారు. శ్రీశైలంలో 800 అడుగుల నుంచే నీటిని తీసుకునేలా రాయలసీమ లిఫ్ట్? ఇరిగేషన్? ప్రాజెక్ట్?కు వైఎస్? జగన్? శ్రీకారం చుట్టారని తెలిపారు. కానీ, 2024లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు తన స్వార్థరాజకీయాల కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డితో చీకటి ఒప్పందం చేసుకుని సీమ ప్రాజెక్ట్?కు సమాధి కట్టారన్నారు. స్వయంగా తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా రేవంత్?రెడ్డి చేసిన ప్రసంగాన్ని ఉటంకించారు. హంద్రీనీవా ద్వారా 14 ఏళ్ల నుంచి రాయలసీమకు నీళ్లు వస్తున్నాయని.. ఎన్నడూ లేని విధంగా ఈసారే 40 టీఎంసీలు తెచ్చినట్లు చంద్రబాబు, మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. 1995 నుంచి 1999 వరకు అధికారంలో ఉన్న చంద్రబాబు తన పాలనలోనే గాలేరు నగరి, హంద్రీనీవా పూర్తి చేసి ఉంటే.. 2004లో ఏర్పడిన బ్రిజేష్? ట్రిబ్యునల్?తో రాయలసీమ నీటి వాటా వచ్చేదని స్పష్టం చేశారు. చంద్రబాబు చేతగానితనంతోనే రాయలసీమ నీటివాటానే చేజార్చుకున్నామన్నారు. నేడు 12 పంపుల సామర్థ్యంతో 3850 క్యూసెక్కులు చొప్పున 190 రోజుల్లో 40 టీఎంసీలు తరలించామనడం హాస్యాస్పదమన్నారు. మరోవైపు శ్రీశైలం ప్రాజెక్టు నీటి మట్టం 798 అడుగుల్లోనే తెలంగాణ ప్రభుత్వం విద్యుదుత్పత్తి పేరుతో నీటిని తోడేస్తోందని.. 800 అడుగులకు చేరగానే సాగుకు విడుదల చేసుకుంటున్నా చంద్రబాబు మాత్రం చోద్యం చూస్తున్నారని విమర్శించారు. 3850 క్యూసెక్కుల సామర్థ్యంతో తొలి దశ కాలువ వెడల్పు చేశామని చెప్పి తీరా ఇప్పుడు 2500 క్యూసెక్కులు కూడా తీసుకురావడం లేదన్నారు. దీనికి ఇంజనీరింగ్? అధికారులు సమాధానం చెప్పాలని తెలిపారు. పేరుకు మాత్రమే హంద్రీనీవా వెడల్పు చేశారని, రూ.3 వేల కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్లాయని ప్రశ్నించారు. ఎన్నికల ముందు కూడా ల్యాండ్? టైట్లింగ్?పై దుష్ప్రచారం చేసి ఇప్పుడు వైఎస్? జగన్? తెచ్చిన రీసర్వే పనులే చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రతి విషయంలోనూ చంద్రబాబుకు క్రెడిట్? చోరీ చేయడం అలవాటుగా మారిందన్నారు. రాయలసీమ హక్కుల కోసం వైఎస్?ఆర్? కాంగ్రెస్? పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

## స్థానిక శుద్ధినీటి కేంద్రానికి మోక్షం లేదా..?



**ముదిగుబ్బ,మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని వేలాది కుటుంబాలకు తక్కువ ధరతో శుద్ధి నీటిని అందిస్తూ, ప్రజా ఆరోగ్య పరిరక్షణలో ప్రాధాన్యత కలిగి ఉన్నస్థానిక ఎన్టీఆర్ సుజల స్రవంతి శుద్ధినీటి కేంద్రం నిర్వహణలోపం, అధికారులు, ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణలోపం కారణంగా మూడు సంవత్సరాలుగా మూతపడి ఉన్ననీటిశుద్ధి కేంద్రానికి మోక్షం ఎప్పుడులభిస్తుందోనని ప్రజలు ఎదురు చూస్తున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాఆరోగ్య పరిరక్షణ, కలుషిత నీటి సేవన వలన ప్రజలకు కలిగే అనారోగ్య పరిస్థితులను తొలగించడానికి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం ద్వారా శుద్ధి జల కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా స్థానిక దొరిగల్లు రహదారిలో లక్షలాది రూపాయలు వ్యయం చేసి శుద్ధి నీటి విక్రయ కేంద్రాన్నిఏర్పాటు చేయడం జరిగింది. నిర్వహణ లోపం, అధికారుల పర్యవేక్షణలో నెలకొన్న నిర్లక్ష్యం కారణంగా శుద్ధ జల కేంద్రం మూడు సంవ త్సరాలుగా మూత పడి నిరుపయోగంగా మారింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ తక్కువ ధరపై క్యాన్ శుద్ధ నీటిని రెండు రూపాయలకు అందిస్తూ పేదలపై భారం తొలగించి నాణ్యమైన తాగు నీటిని అందించేది, తద్వారా ప్రజల ఆరోగ్య పరిరక్షణ జరిగేది, మూడు సంవత్సరాలుగా ఈ కేంద్ర మూతపడడంతో అత్యంతరమ లేని స్థితిలో మండల ప్రజలు అధిక ధరలు చెల్లించి ప్రైవేటు వ్యక్తుల నుండి శుద్ధినీడిని కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది, ప్రజా ఆరోగ్య పరిరక్షణ, ప్రజలపై భారం పడకుండా ప్రభుత్వం తక్షణమే శుద్ధినీటి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఉషా ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తోందని అందులో భాగంగా ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం కలిగిన శుద్ధినీటిని సత్వరమే ప్రజలకు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## కంటి చూపు లేకుంటే జీవితం అంధకారమే

**పామిడి మేజర్ న్యూస్** మండలంలో లయన్స్ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులుడ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు పిలుపునిచ్చారు. పట్టణంలోని శ్రీ భావసార క్షత్రియ కళ్యాణ మండపం నందు ఆదివారం 25 ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి సంస్థ వారు ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు, జిల్లా చైర్ పర్సన్ డాక్టర్ శాంతి ప్రియ, కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ అభిజ్ఞ మాట్లాడుతూ.. కళ్ళు పట్ల నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచనలు ఇచ్చారు. కంటి వ్యాధి రకాలు,ముందు జాగ్రత్త చర్యలు,నివారణ చర్యలను తెలియజేశారు. ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ కంటిచూపు బాగుండడం ద్వారానే ఎవరికి వారు తమ పనులు సులువుగా చేసుకోగలరని కంటి చూపు లేకుంటే జీవితం అంధకారమే అన్నారు. సృష్టిలో అనేక అద్భుతాలు ఉన్నాయి వాటన్నిటిని చూసి తరించడంలో కళ్ళు ముఖ్య పాత్ర పోషిస్తాయి అన్నారు. డాక్టర్ అభిజ్ఞ కంటిచూపు మందగించిన 120 మందిని పరీక్షించి 45 మందిని ఆపరేషన్ కు రేపర్ చేశారు చేశారు. లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రఘువీర రావు కంటి పరీక్షలు చేయించుకోవడానికి వచ్చిన ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే పర్యావరణ పరిరక్షణకు 100 మొక్కలను ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా చైర్పర్సన్ డాక్టర్ టి మురళీకృష్ణ, పిసే జయరాం రావు,ప్రధాన కార్యదర్శి పత్రా శ్రీనివాసులు, ఉప కార్యదర్శి ముండే షేక్షావలి, కోశాధికారి డి షేక్షావలి, క్లబ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పత్రా నరేష్ కుమార్, క్లబ్ డైరెక్టర్స్ తూర్పుంటి ప్రసాద్, ఎం నాగరాజు , అంజి నాయక్, ఏ నాగరాజు, శంకర కంటి ఆసుపత్రి బెంగళూరు ఆర్గనైజర్ రాకేష్, బెంగళూరు కంటి ఆసుపత్రి సిబ్బంది. మానవ హక్కుల సంఘం సౌత్ ఇండియా కార్యదర్శి ఆవుల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## మండలం లో ఎస్ ఎస్ గుండ్లు గ్రామంలో త్రాగునీరు కోసం రోడ్డుపై బైఠాయించారు మహిళలు

**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం కొంకల్లు పంచాయితీ ఎస్ ఎస్ గుండ్లు గ్రామంలో నెల రోజులు నుంచి త్రాగునీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నాము పంచాయతీ సెక్రెటరీ సర్పంచుకు తెలిపిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు , ఎస్ ఎస్ గుండ్లు గ్రామ మహిళలు నిరసన మేరకు దీనిపై ప్రత్యేక చొరవ తీసుకొని త్రాగునీరు సమస్యను పరిష్కరించాలని గ్రామ మహిళలు ప్రజలు తెలిపారు.

### గ్రామ స్థాయిలో పార్టీ

# బలోపేతమే లక్ష్యం

**-విస్తృత స్థాయి సమావేశం**
**- నియోజకవర్గ సమన్వయకర్త మక్బూల్**

**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక శివగంగిరెడ్డి మిషన్ నందు ఆదివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం మండల పార్టీ కన్వీనర్ మబ్బుఅశోక్ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బి.ఎస్. మక్బూల్ అహ్మద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బి.ఎస్. మక్బూల్ మాట్లాడుతూ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. మండల, పంచాయతీ, గ్రామ కమిటీలను పటిష్టంగా ఏర్పాటు చేసి, అన్ని విభాగాల్లో పార్టీ క్యాడర్?ను చురుకుగా భాగస్వామ్యం చేయాలని సూచిం చారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామ స్థాయి బలం -- పార్టీ విజయానికి పునాది అని ఆయన పేర్కొన్నారు. కార్యకర్తలే



పార్టీకి నిజమైన బలమని, వారితో నిరంతర సంబంధాలు కొనసాగిస్తూ ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, రాష్ట్ర కార్యదర్శులు వజ్రభాస్కర్ రెడ్డి, పూల శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి లింగాల లోకేశ్వర్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీ విభాగం కార్యదర్శి పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రణీత్ రెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, సీనియర్ నాయకులు దేశాయ్ సంజీవరెడ్డి, వెంకట్రామి రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర మీడియా ఇంచార్జ్‌గా పి. రామాంజనేయప్రసాద్ నియామకం..

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర మీడియా ఇంచార్జ్‌గా పి. రామాంజనేయప్రసాద్‌ను నియమిస్తూ పార్టీ అధిష్ఠానం ఉత్తర్వులు జారీ చేసింది. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, దళిత వర్గాల హక్కులు, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతున్న ఆయన సేవలను గుర్తించి ఈ కీలక బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ సందర్భంగా పి. రామాంజనేయప్రసాద్ మాట్లాడుతూ.. తనపై రాష్ట్రస్థాయి బాధ్యతలు అప్పగించినందుకు ప్రియతమా ప్రధాని నరేంద్ర మోదీ కి, బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ కి, రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ కి, రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్ కి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్ కి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవానంద్ కి, రాష్ట్ర కార్యదర్శి శ్రీ సందిరెడ్డి శ్రీనివాసులు కి, బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనగొండ్ల రాజేష్ కి, అలాగే నాపై నమ్మకం ఉంచిన పార్టీ పెద్దలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. తాను ఈ బాధ్యతను



ఒక గౌరవంగా మాత్రమే కాకుండా ఒక గొప్ప బాధ్యతగా భావిస్తూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, సామాన్య ప్రజల సేవలో మరియు పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో అమలవుతున్న అభివృద్ధి, సామాజిక న్యాయం మరియు దళిత వర్గాల సాధికారత కార్యక్రమాలను గ్రాస్‌రూట్ స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తాను పూర్తి స్థాయిలో కృషి చేస్తానని ఆయన తెలిపారు. పి. రామాంజనేయప్రసాద్ నియామకంపై పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

## సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ శాంతి సద్భావన ర్యాలీను జయప్రదం చేయండి



**కదిరి, మేజర్ న్యూస్:** ఫిబ్రవరి 13, 14,15,వ తేదీలలో జరిగే సేవాఘడ్ ఉత్సవాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ఆ రోజున రాష్ట్ర ప్రభు త్వం సెలవు దినంగా ప్రకటించాలని ప్రభుత్వానికి కదిరి డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మాని టరింగ్ కమిటీ సభ్యుడు బి.రాంప్రసాద్ నాయక్ విజ్ఞప్తి చేశారు. ఈనెల 26వ తేదీన అనంతపురం పట్టణంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ శాంతి సద్భావన ర్యాలీను జయప్రదం చేయాలని జిల్లాలో ఉన్న బంజారా గిరిజన వర్గాలు, మేధావులు ఉద్యోగస్తులు విద్యార్థులతో పాటు మహి ళలు ప్రతి ఒక్కరూ వచ్చి ఈ ర్యాలీలో స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ వారు తెలిపారు ముఖ్యంగా బంజారాల ఐక్యతతో పాటు, సంఘటితం కావాలని, సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆశయ, ఆలోచనతో పాటు ప్రతి ఒక్కరూ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.



## రానున్నది రాజన్న రాజ్యం

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో రానున్నది రాజన్న రాజ్యం అని కదిరి నియోజకవర్గ ఇన్చార్జ్ బిఎస్ మక్బూల్ అహ్మద్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అల్లుకుంటూ గ్రామంలో మండల కన్వీనర్ రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైఎస్ఆర్సిపి కదిరి ఇంచార్జ్ మక్బూల్ అహ్మద్ విచ్చేసి కార్యకర్తలతో మాట్లాడారు. రానున్నది రాజన్న రాజ్యమని కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఎవరు సంతోషంగా లేరని అబద్ధపు హామీలతో పదవిని అధిష్టించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని. మాట తప్పని మడమ తిప్పని నైజం మన ప్రియతమ మాజీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి దని. రానున్న ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

### ప్రజల ఆరోగ్యం కొరకే

# ఉచిత వైద్య శిబిరం

**-పేద ప్రజలకు ఆరోగ్యమును అందించడమే మా ధ్యేయం..**
**-శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధి సంఘం చైర్మన్ దాసరి వెంకటేశులు ( చిట్టి)**

**శ్రీసత్యజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు ఆరోగ్యమును అందించడమే మా ధ్యాయమని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధి సంఘం చైర్మన్ దాసరి వెంకటేశులు చిట్టి తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని తొగటవీధిలో గల శ్రీ శాంత కళా చౌడేశ్వరి దేవి ఆలయ ఆవరణములో 119వ ఉచిత వైద్య చికిత్స శిబిరమును వారు నిర్వహించారు. ఈ శిబిరంలో నిష్ణాతులైన డాక్టర్ కుల్లాయప్ప, డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ జైదీప్ నేత, డాక్టర్ విట్టల్, డాక్టర్ వినయ్, డాక్టర్ సుబ్రహ్మణ్యం లచే ఉచిత వైద్య చికిత్సలతో పాటు ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన పలు జాగ్రత్తలు కూడా




వివరించడం జరిగిందని తెలిపారు. 250 మందికి వైద్య చికిత్సలతో పాటు ఒక నెలకు సరిపడు మందులను కూడా పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు దాసరి కేశమ్మ, కీర్తిశేషులు దాసరి పెద్ద వెంకటేశులు జ్ఞాపకార్థం వీరి కుమారులు దాసరి రమాదేవి దాసరి వెంకటేశు లు నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ

### చర్మకారులకు సబ్సిడీ

# రుణాలు కేటాయించాలి

**-చర్మకారులు, డప్పు కళాకారులకు యూనిట్‌కు రూ.2 లక్షలు ఇవ్వాలి.**
**-బత్తలపల్లి టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉమ్మల చంద్రశేఖర్**
**-పారిశుధ్య కార్మికుల జీతాలు రూ.12 వేల వరకు పెంచాలి**

శ్రీ సత్య సాయి జిల్లా ప్రతినిధిమేజర్ న్యూస్: పట్టణ అంబేద్కర్ భవన్?లో ఎస్సి చర్మకారుల సమస్యలపై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బత్తలపల్లి మండలానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు మరియు ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉమ్మల చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 46 ప్రకారం ఎస్సి వర్గాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. అయితే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎస్సి సబ్ ప్లాన్?లో 34 కేటగిరీలు ఉన్నప్పటికీ, చర్మకారులు, చెప్పులు కుట్టేవారు, డప్పు కళాకారులకు సబ్సిడీ రుణాలు కేటాయించకపోవడం రాజ్యాంగ రచన కు విరుద్ధమని విమర్శించారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చర్మకారులు, డప్పు కళాకారులకు



ఎస్సి సబ్ ప్లాన్ కింద రుణాలు కేటాయించడమైనట్లు గుర్తు చేశారు. కావున ఈ రెండు కేటగిరీలకు యూనిట్?కు రూ.2 లక్షల చొప్పున సబ్సిడీ రుణాలు కేటాయిస్తూ, ఇప్పటికే విడుదల చేసిన సబ్ ప్లాన్?ను తక్షణమే మాడిఫై చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 (జీవించే హక్కు) ప్రకారం పారిశుధ్య కార్మికులకు గౌరవప్రదమైన జీవితం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. మండల, గ్రామ స్థాయిలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల జీతాలను ప్రస్తుతం ఉన్న రూ.6,000 నుంచి రూ.12,000కు పెంచాలని కోరారు. ఈ రంగంలో అధికంగా ఎస్సి వర్గాలే పనిచేస్తున్నందున జీతాల పెంపు సామాజిక న్యాయానికి అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో చర్మకారుల సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి మంగే రమేష్, హిందూపురం కౌన్సిలర్ నాగేంద్రమ్మ, అడ్వకేట్ గోపాల కృష్ణతో పాటు జయరాం, అనిల్, శ్రీనివాసులు, హనుమంతు, మధు తదితరులు పాల్గొన్నారు.




## ఓటు హక్కు అందరి ప్రాథమిక హక్కు

**- తహసిల్దార్ రవి నాయక్**

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** ఓటు హక్కు ప్రతి ఒక్కరి ప్రజా స్వామ్యహక్కు అని మండల తహసిల్దార్ రవినాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల విద్యార్థులు కలిసి బస్టాండ్ కూడలి వరకు పురవీధుల కుండా కలియతిరుగుతూ ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించారు. తహసిల్దార్ రవి నాయక్ మాట్లాడుతూ18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని రాజ్యాంగ బద్ధమైన విలువైన సమాజ శ్రేయస్సు కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని. ఎందరో కృషి ఫలితమే నేటి మన సమాజమని, యువత ఓటు హక్కును వినియోగించడం ద్వారా మెరుగైన సమాజంతో పాటు విలువలతో కూడిన నిబద్ధతను అందుబాటులోకి తెస్తుందని భావన ప్రజలలో ఉందన్నారు. కేజీబీవీ పాఠశాలలో నిర్వహించిన పోటీ పరీక్షలలో గెలుపొందిన విద్యార్థి నీలకు సర్టిఫికెట్లతో పాటు మెమెంటోలు తాసిల్దార్ రవి నాయక్, ఎస్ఓ శిరీష చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మీదేవి, రెవిన్యూ సిబ్బంది జగన్, కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టులో ఉచిత మెడికల్ క్యాంపు..







**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** అనంతపురం అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సి. హనుమన్న, కమిటీ కమిటీ సభ్యులు ఆదివారం ఉదయం 10:30 గంటలకు స్థానిక జిల్లా కోర్టులో న్యాయవాదులకు ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్డియాలజీ క్యాంపులో ప్రముఖ గుండె వైద్య నిపుణులు ఎం. వంశీకృష్ణ సహకారంతో లిపిడ్ టెస్ట్, షుగర్ బిపి పరీక్షలు మరియు ఈసీజీ 2డి ఏకో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి మెడిసిన్స్ అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా జడ్జి ఇ.భీమారావు, ఫస్ట్ అదనపు జిల్లా జడ్జి సత్యవాణి, గౌరవ ఎస్సీ ఎస్టీ కోర్టు అదనపు జిల్లా జడ్జ్ సాదుబాబు, డిఎల్ఎస్ఎ సెక్రటరీ, అనంతపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు గురు ప్రసాద్, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు మాజీ ఆలూరు రామిరెడ్డి, లలిత కళాపరిషత్ ప్రధాన కార్యదర్శి న్యాయవాది గాజుల పద్మజ హాజరయ్యారు. కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ప్రముఖ కార్డియాలజిస్ట్ వంశీకృష్ణ, వారి బృందం హైదరాబాదు నిపుణులను పిలిపించి వ్యక్తికి హార్ట్ స్ట్రోక్ వచ్చినప్పుడు ఎలా సేవ్ చేయాలి అనే విధానాన్ని డెమో ద్వారా సిపిఆర్ చేసి అవగాహన కల్పించారు. తదుపరి న్యాయవాదులకు ప్రత్యేక పరీక్షలు చేసి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సహాయ సహకారాలు అందించిన ఆఫీసర్స్ కి డాక్టర్స్ కి వారి బృందానికి ప్రత్యేకమైన సన్మానం చేసి షీల్డ్ అందించారు. ఈ కార్యక్రమాన్ని భారీ ఎత్తున న్యాయవాదులు హాజరై సద్వినియోగం చేసుకున్నందుకు అలాగే కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణప్ప,ట్రెజరర్ హాజీజ్, జాయింట్ సెక్రెటరీ ఎం శ్రీనివాసులు, కమిటీ సభ్యులు విజయవంతానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన అనంతపురం అడ్వకేర్స్ వెల్ఫేర్ సొసైటీ బృందానికి, న్యాయవాదులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు పేరుపేరునా హనుమన్న హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# కుందుర్పి లో ఘనంగా ఉట్లపరుష

**కుందుర్పి(మేజర్ న్యూస్)** మండలకేంద్రంలో గత ఏడు రోజులుగా జరుగుతున్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మ రథోత్సవాలలో భాగంగా ఆదివారం సాయంత్రం స్థానిక ప్రభుత్వ ఉన్నతపాఠశాల ఆవరణంలో ఉట్లపరుష కార్యక్రమం కనువిందుగా సాగింది.అనేక మంది యువకులు ఉట్లమాను ఎక్కడానికి పోటీపడ్డారు చివరికి బోయ నవీన్ కుమార్ విజయం సాధించాడు. గత మూడు సంవత్సరాలుగా ఉట్లమాను ఎక్కడంలో విజయం సాధిస్తున్న నవీన్ కు గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు ఆలయ ధర్మకర్త, గ్రామపెద్దల ఆధ్వర్యంలో బహుమతిని అందించి గ్రామ ప్రధాన వీధులగుండా ఊరేగింపు చేశారు.ఈ కార్యక్రమంలో వేలాదిమంది. భక్తులు పాల్గొని ఆనందించారు.రాత్రి 12 గంటలకు వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన 12 మంగళహారతుల కార్యక్రమంతో వెంకటేశ్వర స్వామి బ్రహ్మోరతోత్సవ కార్యక్రమాలు ముగిసింది.

## ఉత్తమ బి ఎల్వోగా అవార్డు అందుకున్న

# కోడిపల్లి మహిళా పోలీస్



**లేపాక్షి మేజర్ న్యూస్:** ఉత్తమ బి ఎల్ఓ గా జిల్లా తరఫున లేపాక్షి మండలం కోడిపల్లి గ్రామానికి చెందిన 186 పోలింగ్ కేంద్రం కోడిపల్లి బి ఎల్ ఓ గా వున్న కళావతి రాష్ట్ర ఎన్నికల అధికారుల నుండి అవార్డు అందుకోవడం జరిగింది, 16వ నేషనల్ ఓటర్ డే సందర్భంగా ఉత్తమ బిఎల్వోలుగా ఎన్నుకోవడం జరిగింది, అందులో భాగంగా లేపాక్షి మండలం కోడిపల్లి గ్రామానికి చెందిన 186 పోలింగ్ కేంద్రానికి అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని తహసిల్దార్ సౌజన్య లక్ష్మి పేర్కొన్నారు.

# ద్విచక్ర వాహనం బోల్తా పడి వ్యక్తి మృతి



**లేపాక్షి మేజర్ న్యూస్:** లేపాక్షి పోలీస్ స్టేషన్ పరిధిలోగల మామిడి మాకులపల్లి గ్రామానికి వెళ్లే దారిలో ద్విచక్ర వాహనం బోల్తా పడి వ్యక్తి మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది , స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు మృతి చెందిన వ్యక్తి ఏ గ్రామానికి చెందినవారు అని పోలీసులు ఆరా తీసి , చిలమత్తూరు మండలం దేమకేతేపల్లి పంచాయతీ డి గొల్లపల్లి గ్రామానికి చెందిన అంజి అని పోలీసులు నిర్ధారించారు, మృతి చెందిన అంజి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నట్లు తెలిపారు.